

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 84 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 15, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## మోడీ-ట్రంప్ కౌగిలింతలు
# భారత్ ప్రతిష్టను పెంచవు



### డాక్టర్,బరిగెల శివ జై భీమ్ సంస్థల, చైర్మన్

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

గ్రీన్‌లాండ్ ఆక్రమణ,గాజా ఆక్రమణ వంటి విషయాలపై భారత్ నోరు మెదపకపోవటం ప్రపంచ రాజకీయాల్లో భారత్ స్థానాన్ని మసక బారుస్తున్నాయి. ఈ వారం ప్రధాని మోడీ వాషింగ్టన్ పరిగెత్తడాన్ని రెండు కోణాల్లో చూడాలి.అధ్యక్షుడు ట్రంప్ నుండి ఆహ్వానం అందుకున్న తొలి ముగ్గురు దేశాధినేతల్లో మోడీ కూడా ఒకరని మనం తృప్తిపడటం ఒకటి. ఈ వాదన ఢిల్లీ పత్రికల్లో ప్రముఖంగా వస్తుంది. ఈ ఆహ్వానం కేవలం భారత్ అమెరికాల మధ్య ఉన్న దౌత్యసంబంధాలకు నిదర్శనం మాత్రమే కాదని మోడీ,ట్రంప్‌ల మధ్య ఉన్న పర్సనల్ కెమిస్ట్రీకి చిహ్నమని వ్యాఖ్యానిస్తారు. ఒకేగూటిపక్షులనీ, భారత్

- మిగతా 3లో..

## బాధిత కుటుంబాలను పరామర్శించిన.. ఎంపీ ఈటల రాజేందర్



నాచారం న్యూస్:

కుంభమేళకు వెళ్లి తిరుగు ప్రయాణంలో నాచారం కు చెందిన యాక్సిడెంట్ బాధితుల కుటుంబాన్ని పరామర్శించడానికి నేరుగా ఎయిర్పోర్టు నుండి గురువారం రాత్రి 9 గంటలకు నాచారం కు వచ్చారు. ప్రమాద బాధితల కుటుంబాలకి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఏనుగుల సుదర్శన్ రెడ్డి, వై సత్యనారాయణ, మర్రి మోహన్ రెడ్డి, మల్లెల నరసింహారావు, రాగిరి మోహన్ రెడ్డి, రవి నాయక్, రవీందర్ రెడ్డి, అనిత పద్మా రెడ్డి, ప్రకాష్, నాచారం డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్, గోపాల్ గౌడ్, అభిషేక్ గౌడ్, అంజి, రాఘవేంద్ర రెడ్డి, రవికాంత్, ఉదయ్, అమర్, వరలక్ష్మి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన మట్టెడ హైమావతి

కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్ :-



కాకతీయ విశ్వవిద్యాలయంలో చరిత్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని మట్టెడ హైమావతి డాక్టరేట్ పొందినట్లు కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి కట్టా రాజేందర్ ఉత్తరపు జారీ చేశారు. చరిత్ర విభాగంలో పాపులర్ కల్ట్స్ అండ్ బిలీవ్ సిస్టం డ్యూరింగ్ ది విజయనగర పీరియడ్ 1336 ఏడి టు 1565 ఏడి అనే అంశంపై పరిశోధనా పత్రాలను సమర్పించగా డాక్టరేట్ పొందారు. మట్టేడ హైమావతి సీనియర్ ఆచార్యులు సదానందం పర్యవేక్షణలో పరిశోధన కొనసాగించారు. హన్మకొండ జిల్లా గోపాలపురం గ్రామానికి చెందిన మట్టెడ హైమావతి డాక్టరేట్ సాధించడం పట్ల విభాగ ఆచార్యులు అధ్యాపకులు సహ పరిశోధకులు విభాగ ఉద్యోగ సిబ్బంది పలువురు ప్రశంసించారు. డాక్టరేట్ పొందిన విద్యార్థిని హైమావతి స్పందిస్తూ చరిత్ర విభాగంలో డాక్టర్ పొందుకోవడం అరుదైన గౌరవంగా భావిస్తున్నానన్నారు. ఉన్నత డిగ్రీ పట్టాను సాధించుటకు సహాయపడిన చరిత్ర విభాగానికి ఎల్లవేళలా రుణపడి ఉంటాను అన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన
# మాదిగ మేధావుల ఫోరమ్

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న ఎస్సీ ఉపకులాల వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయడంలో చొరవ చూపినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారికి మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.జస్టిస్ షమీమ్ అక్తర్ గారి నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నియమించడమే కాకుండా కమిషన్ నివేదికను క్యాబినెట్,శాసనసభలో ఆమోదింపజేయడాన్ని ప్రస్తావిస్తూ ఫోరం ప్రతినిధులు,మేధావులు ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి గారిని కలిసిన ప్రతినిధి బృందంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొ. ఇటిక్యాల పురుషోత్తం,ఓయూ వైస్ చాన్సలర్ ప్రొ. ఎం.కుమార్,ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. సి. కాశీం, ప్రొ. గడ్డం మల్లేశం, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్,తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యుడు డాక్టర్ చారకొండ వెంకటేష్ , తెలంగాణ వర్సిటీ ప్రొ.నంద్రు మోహన్ బాబు,మహాత్మా గాంధీ వర్సిటీ ప్రొ.మద్దిలేటి మధు, ప్రొ.మేడి శ్రీను, ప్రొ. కొర్రెముల శ్రీనివాస్ గారితో పాటు పలువురు ఇతర ప్రముఖులు ఉన్నారు.



## గంజాయితో పోలీసులకు పట్టుబడిన ఒడిషా దంపతులు

వివరాలు 3లో

## మేడారం సమ్మక్క సారలమ్మను
# దర్శించుకున్న వరంగల్ సీపీ

మేడారం జై భీమ్ న్యూస్ :-

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతరను తన ఇరువురు కుమారులతో సందర్శించి అమ్మవార్లకు మొక్కులను సమర్పించుకున్నారు. అనంతరం మినీ మేడారం సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్ల పై సీపీ ములుగు పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పూజారులు సీపీ అమ్మవార్ల బంగారాన్ని అందజేశారు.



## వాల్యూ జోన్‌పై చర్యలు శూన్యమేనా..

అధికారులు కదలకపోవడంలో ఆంతర్యమేమి

చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్నారు

సామాన్యులపై ఉక్కుపాదం మోపుతున్న అధికారులు వాల్యూ జోన్‌ను రక్షిస్తున్నారు

3



జై భీమ్ POWER OF PEOPLE తెలుగు దినపత్రిక

సంపాదకీయం

# జీవుల పుట్టుకకు మూలం

అనంతమైన ఈ విశ్వంలో జీవుల ఆవిర్భావం ఒక అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. ఆ సమయంలో అనేక మంది శాస్త్రవేత్తలు పలు రకాల ఆలోచనలను వెలిబుచ్చారు. కానీ అవి శాస్త్రీయతకు నిలబడలేక పోయాయి. ఈ క్రమంలోనే జీవుల పుట్టుకపై పెద్దఎత్తున చర్చకు దారితీసిన గొప్ప సిద్ధాంతం చార్లెస్ డార్విన్ జీవపరిణామం. ఇది జీవుల పుట్టుక, పూర్వోత్తరాలను ఛేదించడంలో అగ్రభాగాన నిలబడింది. భూమిపై జీవజాల పరిణామ క్రమం ఏ విధంగా జరిగిందనే విషయం మీద పరిశోధనలు చేసి, జీవపరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. విజ్ఞాన శాస్త్రంలో దీన్ని ఒక మౌలికమైన భావనగా భావిస్తారు. చార్లెస్ రాబర్ట్ డార్విన్ ఇంగ్లాండ్‌కు చెందిన ఒక గొప్ప పకృతివాదిగా పేరుపొందాడు. ఆయన 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లాండులో జన్మించాడు. ఈ రోజున ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా డార్విన్ డే జరుపుకుంటారు. పారిశ్రామిక విప్లవ కాలంలో చార్లెస్ డార్విన్ కన్నా ముందు జీవశాస్త్రంలో అనేక నూతన ఆవిష్కరణలు జరిగినాయి. అయినప్పటికి జీవుల పుట్టుక, పరిణామంపై సమగ్రమైన వివరణ ఇవ్వడంలో సఫలం కాలేకపోయారు. తదుపరి వచ్చిన చార్లెస్ డార్విన్.. మనిషి కోతి నుంచి వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేదనే అంశాన్ని తెర మీదికి తెచ్చాడు. ఇది శాస్త్ర ప్రపంచంలో తీవ్రమైన వాదోపవాదాలకు దారితీసింది. సామాజికంగా, మతపరంగా విపరీతమైన వివాదానికి కూడా దారితీసిందని చెప్పవచ్చు. డార్విన్ సిద్ధాంతం అనేక పరిశోధన, అధ్యయనాలతో రూపుదిద్దుకున్నది. ఊహాత్మక సిద్ధాంతం కాదు. డార్విన్ ప్రకృతి పరిశీలన నిమిత్తం బీగల్ అనే నౌకలో ప్రపంచ యాత్ర చేసి జీవుల భిన్న లక్షణాలపై సమగ్రమైన వివరణ ఇచ్చాడు. ఈ భూమి మీద మానవునితో సహా ఇప్పుడున్న జీవజాతులు యథాతథంగా సృష్టించబడ్డాయన్న వాదనను సవాలు చేశాడు. దీనికి తన జీవ పరిణామ సిద్ధాంతం ఆధారంగా పరిష్కారం చూపాడు. అయితే ఆ నాడు జీవ పరిణామ సిద్ధాంతాన్ని సాంప్రదాయవాదులు తిరస్కరించారు. కానీ డార్విన్ పరిణామ క్రమంలో జీవులు ఆవిర్భవించాయని 'జాతుల ఆవిర్భావం' అనే గ్రంథంలో చెప్పాడు. 1859 నవంబర్ 24న 'జాతుల పుట్టుక' (ది ఆరిజిన్ ఆఫ్ ది స్పీసిస్) అనే గ్రంథాన్ని వెలువరించి సంచలనం సృష్టించాడు. ఇది ప్రపంచంలోకెల్లా అత్యంత ప్రభావవంతమైన పుస్తకంగా గుర్తింపు పొందింది. జీవ పరిణామానికి ప్రకృతి వరణం కారణమని తిరుగులేని విధంగా నిరూపించాడు డార్విన్. జీవులలో భిన్నత్వం ఉంటుందని, ఒక తల్లికి పుట్టిన బిడ్డల్లో కూడా భిన్నత్వం ఉంటుందని పేర్కొన్నాడు. సృష్టిలోని పర్యావరణ పరిస్థితులకు అనుకూలమైన లక్షణాలున్న జీవులు బతుకుతాయి. ఆ లక్షణాలను తమ సంతతికి కూడా ఇస్తాయని తన "ప్రకృతి వరణం" అనే సిద్ధాంతంలో పేర్కొన్నాడు. అంటే మనుగడ కోసం జరిగే పోరాటంలో ప్రకృతిని తట్టుకోగల జీవులు బతుకుతాయాని, మిగిలినవన్నీ నశిస్తాయనే సూత్రాన్ని ఆయన చెప్పాడు. నాటి మత గ్రంథాలు, సాంప్రదాయవాదులు చార్లెస్ డార్విన్ వాదనను ఎంతగా వ్యతిరేకించినప్పటికీ... జీవుల గురించి అవగాహన చేసుకోవడానికి ఆయన "పరిణామ వాదం" ఎంతగానో దోహదపడింది. మరోవైపు అనేక మంది యువకులు జీవ శాస్త్రం పట్ల ఆసక్తి పెంచుకొని ఆ దిశలో పరిశోధనలు ప్రారంభించడానికి డార్విన్ "నేచురల్ సెలెక్షన్" గ్రంథం స్ఫూర్తినిచ్చింది. అదే విధంగా ఆధునిక జీవ శాస్త్రంలో డార్వినిజం%ౌ% జీవుల పుట్టుక, పరిణామంపై ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను ఛేదించడంలో కీలక పాత్ర పోషిస్తూ శాస్త్రీయ ఆలోచనలకు పునాది వేసింది. కానీ భారతదేశంలో కొంత కాలంగా సూడో సైన్స్ మేధావి వర్గం, పాలకవర్గం పలు వేదికల మీద%ౌ% భారతీయ శాస్త్ర విజ్ఞానంతో పాటు ప్రపంచ శాస్త్ర విజ్ఞానానికి వక్రభాష్యం పలకడం మొదలు పెట్టింది. గతంలో జరిగిన జలంధర్ సైన్స్ కాంగ్రెస్‌లో ఓ ప్రముఖ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ చార్లెస్ డార్విన్ సిద్ధాంతాన్ని మన పురాణాల్లోని "మత్స్యావతారం"గా పేర్కొన్నారు! నాలుగేళ్ల క్రితం కేంద్ర మానవ వనరుల శాఖ సహాయ మంత్రిగా వున్న సత్యపాల్ సింగ్ అయితే ఏకంగా డార్విన్ సిద్ధాంతం తప్పని, దాన్ని సైన్స్ పాఠ్య పుస్తకాల నుంచి తొలగించాలని వాచాలత్వాన్ని ప్రదర్శించారు. ఇలాంటి అసత్య, సూడో సైన్స్ వాదనలు ప్రపంచ శాస్త్ర వారసత్వాన్ని అపహాస్యం చేయడం మినహా మరొకటి కాదు. ఇటువంటివి విన్నప్పుడే మన శాస్త్ర ప్రగతి ఎటు పోతున్నదనే సందేహం కలుగుతుంది. మరోవైపు నూతన విద్యా విధానానికి అనుగుణంగా కేంద్ర విద్యాశాఖ పాఠ్యాంశాల తొలగింపు ప్రారంభించింది. మొన్న ఎన్‌సిఇఆర్‌టి పదవ తరగతి సిలబస్ నుంచి డార్విన్ జీవపరిణామాల క్రమం, పునరుత్పత్తి పాఠ్యాంశాలను తొలగించడం వివాదంగా మారింది. ఇందుకు అభ్యంతరం తెలుపుతూ 1800 మందికి పైగా శాస్త్రవేత్తలు, సైన్స్ అధ్యాపకులు, మేధావులు ప్రభుత్వానికి బహిరంగ లేఖలు రాశారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవడానికి డార్విన్ సిద్ధాంతం సెకండరీ స్థాయి పుస్తకాల్లో ఉంచాలని శాస్త్రవేత్తలు కోరారు. డార్విన్ పరిణామ క్రమాన్ని తొలగిస్తే భావి మస్తిష్కాలకు జీవుల పుట్టుక, ఆవిర్భావం గురించి ఏం చెప్పాలనేది ఇప్పుడు ప్రధానమైన ప్రశ్న. దీనికి సైతం దైవత్వాన్ని ముడి పెడతారేమోనని అనుమానం పలువురిలో రేకెత్తుతున్నది. ప్రకృతికి, జీవులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని శాస్త్రీయంగా, సైద్ధాంతికంగా నిరూపించి.. మానవ సమాజానికి అనువర్తనం చేసిన గొప్ప శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. జీవ పరిణామ సిద్ధాంతాన్ని విద్యార్థుల పాఠ్యాంశంలో భాగం చేసి విస్తృత ప్రాచుర్యం కల్పించాలి. నేటి సాంకేతిక యుగంలో సూడో సైన్స్ వాదనల నుంచి భారత్ బయటపడాలి. శాస్త్ర ప్రగతిని, సైంటిస్టుల సేవలను గుర్తించి, భావి తరాలకు అందించాలి. ప్రశ్నించే తత్వంతో కూడిన పౌర సమాజానికి పునాది వేయాలి. అప్పుడే భారతదేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుంది.

## పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం

**సూర్యాపేట,ఫిబ్రవరి14(జై భీమ్ డెస్క్):**

రాష్ట్రంలో రెండో అతిపెద్దదైన పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం అయ్యింది. ఈనెల 16 నుంచి 20 వరకు పెద్దగట్టు జాతర జరగనుంది. పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.సూర్యాపేట జిల్లా పెద్దగట్టులో లింగమంతులస్వామి జాతర పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ జాతరకు 20 లక్షల మందికిపైగా భక్తులు రానున్నారు. రూ.5 కోట్లతో రహదారుల మరమ్మతులు, గుట్టపై నుంచి వచ్చే మురుగునీరు వెళ్లేందుకు డ్రైనేజీల పనులు చేపట్టారు.. గుట్టపై చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. 21 శాఖల జిల్లా అధికారుల కోసం గుట్ట కింద పందిళ్లతో ప్రత్యేక గదులను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడికి వచ్చే ప్రముఖుల కోసం అతిథి గృహాన్ని సిద్ధం చేశారు. గుట్టపై ఎక్కడపడితే అక్కడ జంతుబలి చేయకుండా ప్రత్యేకంగా షెడ్డును నిర్మించారు. గుట్టపై జంతువుల రక్తాన్ని శుభ్రంచేసే యంత్రాన్ని సిద్ధం చేశారు. ప్రమాదకరంగా ఉన్న చెరువుకట్టకు కర్రలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. తలనీలాలు సమర్పించిన భక్తులు స్నానం చేసేందుకు గుట్ట కింద కోనేరుతోపాటు గుట్టపైన షవర్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న శాశ్వత మరుగుదొడ్లతోపాటు తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. పెద్దగట్టు జాతర సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఈనెల16న జాతర ప్రారంభం కానుండగా 16,17,18 తేదీల్లో హైదరాబాద్ - విజయవాడ 65వ జాతీయ రహదారిపై నుంచి వెళ్లే వాహనాలను నార్కెట్ పల్లి మీదుగా దారి మళ్లించనున్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం పోలీసులు నాలుగు చోట్ల ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్‌కోసం మొత్తం 25 ఎకరాలు సేకరించి చదును చేస్తున్నారు. సూర్యాపేట మీదుగా పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తుల వాహనాలు హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్ నుంచి రామకోటి తండాకు వెళ్లే మార్గంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. గరిడేపల్లి, పెన్‌పహాడ్ నుంచి దురాజ్‌పల్లి నుంచి వచ్చే భక్తుల వాహనాలను పాత కలెక్టరేట్ కార్యాలయం వెనుక కేటాయించిన స్థలంలో పార్కింగ్ కు ఏర్పాటు చేశారు.

# మద్దతు ధరపై కమిటీలకే పరిమితం

బడ్జెట్ ప్రవేశ పెట్టబోయే ముందు కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా వివిధ తరగతుల ప్రతినిధులతో చర్చలు జరపటం ఒక తంతుగా జరుగుతున్నది. అన్ని రోడ్లూ రోమ్‌కే అన్నట్లుగా ఏ పాలక వర్గ పార్టీ చరిత్ర చూసినా గర్వకారణం ఏమీ లేదు. సంపదలలో పెద్ద పీట కార్పొరేట్ శక్తులకే వేస్తున్న కారణంగానే అసమానతలు ఏటేటా పెరుగుతున్నాయి. తంతుగా అయినా బడ్జెట్ చర్చకు రైతు సంఘాలను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించలేదు.కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత, ఇతర అంశాల గురించి పరిశీలించేందుకు 2022 జులైలో కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇంతవరకు అది ఏం చేసిందో ఎవరికీ తెలియదు. వారు నివేదిక సమర్పించరు. ప్రభుత్వమూ అడగదు. అంతా ఒక నాటకంగా మారింది. ఈ లోగా 2021లో క్షమాపణలు చెప్పి మరీ వెనక్కు తీసుకున్న మూడు సాగు చట్టాలను మరో రూపంలో ముందుకు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతోంది. దేశంలో భూ కమతాలు పద్నాలుగు కోట్లకు పైగా ఉన్నాయి. వాటిలో 88 శాతం రెండున్నర ఎకరాల లోపు కలిగిన రైతులే ఉన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కావటం లేదంటూ వారందరినీ కార్పొరేట్లకు అప్పగించేందుకు తన బాధ్యతను వదిలించుకొనేందుకు కేంద్రం చూస్తున్నది. ఒకసారి అది జరిగితే రాష్ట్రాలు కూడా అదేబాట పడతాయి. పరిశ్రమలు, వాణిజ్యాలకు అనేక రక్షణలు, రాయితీలు ఉన్నాయి. వాటి మాదిరిగానే తమకూ కల్పించాలని రైతులు కోరటం గొంతెమ్మ కోర్కె కాదు. కనీస మద్దతు ధరను ఒక్క హక్కుగా చట్టబద్ధం చేయాలని కోరుతున్నారు.

పారిశ్రామిక ఉత్పత్తులకు, ఎగుమతులకు, దిగుమతులకూ రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం రైతులను ఎందుకు విస్మరిస్తున్నది? పోనీ వ్యవసాయం ఉపాధి కల్పించటం లేదా? పరిశ్రమలు, సేవారంగాల కంటే ఎక్కువ 44 శాతం మందికి కల్పిస్తున్నది. సంఘటితంగా పోరాడే స్థితిలో వారు లేకపోవటం తప్ప మరొకటి కనిపించటం లేదు. మనకు అవసరమైన వంట నూనెల్లో 60 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దానికి ఎన్నో రాయితీలు ఇస్తున్నది ప్రభుత్వం. కానీ ఇక్కడ నూనె గింజలు పండించేవారికి ధరల గురించి ఒక హామీ ఇవ్వటానికి ముందుకు రావటం లేదు. మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు వదలివేస్తున్నది. గతేడాది సోయా, ఆవ రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువే పొందారు. మరోవైపున బియ్యం, గోధుమలు, ఉల్లి, పంచదార వంటి వాటి ఎగుమతుల మీద నిషేధం పెట్టి మార్కెట్లో రైతులకు అన్యాయం చేశారు. వినియోగదారులకు మేలు చేయటం అంటే రైతుల నోట్లో మట్టి కొట్టటం కాదు కదా! ప్రభుత్వం నిర్ణయించిన మొత్తం కంటే తక్కువకు రైతుల నుంచి చెరకును మిల్లులు కొనుగోలు చేయకూడదు (అది గిట్టుబాటు కావటం లేదు). అదే మాదిరి ఇతర పంటలకు ప్రభుత్వం ఎందుకు హామీ ఇవ్వటానికి నిరాకరిస్తున్నది? కనీస వేతన చట్టాన్ని అమలు జరపకపోతే కార్మికులు కోర్టులకు ఎక్కే హక్కు ఉంది, కానీ రైతులకు కనీస మద్దతు ధరలకు అలాంటి అవకాశం లేదు. దాదాపు పదిహేను కోట్ల మంది రైతులు ఉండగా వారిలో తొమ్మిది కోట్ల మందికి ఏటా ఆరు వేల రూపాయలు ఇచ్చి అదే మహాభాగ్యం అని చెబుతున్నది. తప్పుల తడకలతో కూడిన గణాంకాలు (వివిధ సూచికలను ప్రకటించినపుడు ప్రభుత్వమే అలా చెబుతున్నది. ఉదా : దేశ ఆకలి సూచిక) వెల్లడించినదాని ప్రకారం 2004-05లో వ్యవసాయ వాణిజ్య సూచిక 87.72గా ఉన్నది. 2010-11 నాటికి 102.95కు పెరిగింది. దాని ప్రకారం పెట్టుబడుల కంటే పంటల అమ్మకం ద్వారా ఎక్కువ పొందారని భాష్యం చెప్పారు. అదే 2022-23లో ఆ సూచిక 97.21కి పడిపోయింది. అంటే రైతులు పొందుతున్నది తగ్గిపోయింది. అందుకే రైతుల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కోరుతున్నారు.

రద్దు చేసిన మూడు సాగు చట్టాలను మూడు సంవత్సరాల తరువాత కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన మరో రూపంలో ముందుకు తీసుకురావటం ఆందోళన కలిగించే అంశం. నేషనల్ అగ్రికల్చర్ మార్కెటింగ్ పాలసీ (నాంప్)ని 2024 నవంబరు 25న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీనికి వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఆధ్వర్యాన డిసెంబరు 23న దేశమంతటా నిరసన తెలిపారు. అనేక మంది నిపుణులు విమర్శించారు. దాని మీద అభిప్రాయాలు తెలిపేందుకు కేవలం పదిహేను రోజులు మాత్రమే కేంద్రం గడువు ఇచ్చింది. ఇప్పుడున్న మార్కెటింగ్ వ్యవస్థలో ఎలాంటి లోపాలు లేవని కాదు, దాన్ని సంస్కరించకూడదని ఎవరూ చెప్పటం లేదు. అయితే ఆ పేరుతో ఇప్పుడున్నదాని కంటే ప్రమాదకరమైన ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సంస్థలు సూచించిన పద్ధతిలో సమూల మార్పులు ప్రతిపాదించటం ఆందోళనకరం. దాని ప్రకారం దేశమంతటిని అనుసంధానించే ఒకే మార్కెట్‌ను ఏర్పాటు చేస్తారు. ఇదంతా చిన్న రైతులు, చిన్న వ్యాపారుల ప్రయోజనాల కంటే కార్పొరేట్లకే ప్రాధాన్యత ఇచ్చే వ్యవహారం. రైతులు ముడి సరకును సరఫరా చేసేవారిగా మాత్రమే ఉంటారు. వాటి నుంచి ఉత్పత్తులు తయారు చేయటం, వాణిజ్యం, ఎగుమతి అంతా కార్పొరేట్లదే. ఈ క్రమంలో తేలే మిగులులో రైతుల వాటా గురించి ఎక్కడా స్పష్టత లేదు. అంతే కాదు కనీస మద్దతు ధరలకు ఎలాంటి హామీ ప్రస్తావన కూడా లేదు. అలాంటి ఉద్దేశ్యం ఉంటే ఈ పాటికి కేంద్ర ప్రభుత్వం దాని గురించి ఒక స్పష్టత ఇచ్చి ఉండేది. రైతాంగానికి గరిష్ట ప్రయోజనం, డిజిటల్, పారదర్శకత, జాతీయ మార్కెట్ సమాచారం వంటి పదజాలం ఎంతగా వల్లించినా వాటిని వినియోగించుకొనే అవకాశం ఎంత మంది రైతులకు ఉంటుందన్నది ప్రశ్న. ఇప్పుడు అనేక నియంత్రణలు ఉన్నా వాటిని ఖాతరు చేయకపోవటం, దొడ్డిదారిన ఉల్లంఘిస్తున్న కంపెనీలపై అసలు ఎలాంటి నియంత్రణలు ఉండకూడదని ఈ ప్రతిపాదనల్లో ఉన్నది. వ్యవసాయం ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ ఈ విధానంతో రాష్ట్రాల హక్కులు, నియంత్రణలకు నీళ్లు వదులుకోవాల్సిందే. అమల్లోకి వచ్చిన తరువాత గానీ ఇతర మంచి చెడ్డలు వెల్లడి కావు.

ఫిబ్రవరి 14వ తేదీన కేంద్ర, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం, రైతు సంఘాల ప్రతినిధుల మధ్య జరిగే చర్చల ఎజెండా ఏమిటో తెలియదు. ఎవరెవరు పాల్గొనేదీ ఇంకా స్పష్టం కాలేదు. ఒకటి మాత్రం స్పష్టం, ఇది ఒక రోజులో తేలే వ్యవహారం కాదు. కనీస మద్దతు ధరలకు చట్టబద్దత కల్పించాలని 2012 లోనే సిఎంగా ఉండగా నరేంద్ర మోడీ కమిటీ నాటి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దీని గురించి తాజా పార్లమెంటరీ కమిటీ కూడా సిఫార్సు చేసినా మోడీ మొరాయిస్తున్నారు. పార్లమెంటరీ కమిటీ సిఫార్సును అమలు చేయాలంటూ కేంద్రానికి సూచించాలని రైతు సంఘాల నేతలు సుప్రీం కోర్టును కోరారు. వ్యవసాయ గ్రాంట్లపై ఏర్పాటైన కమిటీ 2024-25 నివేదికను గతేడాది డిసెంబరు 20న పార్లమెంటుకు సమర్పించింది. దీన్ని కేంద్రం ఆమోదిస్తే అమలుకు ఉపక్రమించాలి. తిరస్కరిస్తే కారణాన్ని చెప్పాల్సి ఉంటుంది. పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫార్సు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం ఏడాదికి ఇస్తున్న కిసాన్ సమ్మాన్ యోజన మొత్తం రూ. ఆరు వేలను పన్నెండు వేలకు పెంచాలి (దాన్ని చూసి కొంత మంది అమలు జరగనున్నట్లు ప్రచారం చేశారు). ఈ ప్రోత్సాహకాన్ని కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు కూడా ఇవ్వాలి. కనీస మద్దతు ధరల చట్టబద్ధతకు ఒక రోడ్ మ్యాప్‌ను సాధ్యమైనంత త్వరలో ప్రకటించాలి. వ్యవసాయ కార్మికులకు కనీస జీవన వేతనాల నిమిత్తం జాతీయ కమిషన్ ఏర్పాటు. రైతులు, వ్యవసాయ కార్మికులకు రుణాల రద్దు పథకాన్ని ప్రవేశ పెట్టాలి. వ్యవసాయ శాఖ పేరులో వ్యవసాయ కార్మికుల పేరును కూడా చేర్చాలి. కనీస మద్దతు ధరలకు అనుకూల వాదనల సారం ఇలా ఉంది. రైతులకు ధరల మీద ఒక చట్టబద్ధత ఉంటుంది. మార్కెట్ వడిదుడుకుల నుంచి రక్షణ ఉంటుంది. మధ్యవర్తుల దోపిడీ నిరోధంగా ఉంటుంది. ఉత్పత్తి ఖర్చులను భరించేందుకు, ఆర్థిక పరమైన భద్రతను మెరుగు పరచుకొనేందుకు, స్థిరమైన రాబడికి వీలు కలిగిస్తుంది. వ్యవసాయ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది. ఉత్పాదకత, సామర్థ్యాలను పెంచుతుంది. ఆహార భద్రత, కొరతలను తీరుస్తుంది. దారిద్ర్య తగ్గింపుకు తోడ్పడుతుంది. రైతాంగ జీవనాన్ని మెరుగు పరుస్తుంది. మార్కెట్ వడిదుడుకులను తగ్గిస్తుంది.

# ప్రపంచ మానవాళికి పెనుసవాళ్లు

ఐక్యరాజ్యసమితి 80వ వ్యవస్థాపక సంవత్సరంలోకి అడుగిడుతున్న సంధికాలంలో ఉన్న ప్రపంచ మానవాళిని పలు ప్రమాదకర విపత్తులు, సంక్షోభాలు వేధించనున్నాయని ఊహించడమే అతి కష్టంగా కనిపిస్తున్నది. 2025 ఏడాదిలో కోప్-30 సదస్సుకు బ్రెజిల్ ముస్తాబు అవుతున్నది. మరో వైపు ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో పాటు సిరియా, సుడాన్ సంక్షోభాలు ప్రపంచ జనాభాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూ, ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధం ముగింపుకు రావడం చూస్తున్నాం. సుస్థిరాభివృద్ధికి అవసర పెట్టుబడులు, వాతావరణ ప్రతికూల మార్పుల సాధికారత చర్చల వేదికగా కోప్-30 సదస్సు ఏర్పాట్లు, లింగ సమానత్వ సమస్యలను చర్చించే 4వ ప్రపంచ మహిళా సదస్సుకు 2025 నాటికి మూడు దశాబ్దాలు పూర్తి కావడం, రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన ఐరాసకు 80 ఏండ్లు పూర్తి కావడం 2025 ఏడాది ప్రత్యేకతగా పేర్కొన వచ్చును. అత్యంత ప్రమాదకర మానవ హక్కుల హననాలను పరిచయం చేస్తున్న యుద్ధాలతో గాజాపై ఇజ్రాయిల్ మూకుమ్మడి దాడి, ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకు పడడంతో పాటు సూడాన్, సిరియా లాంటి దేశాల్లో హృదయవిదారక దుస్థితులు నెలకొని ఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధంతో 6.2 మిలియన్లు, గాజా దాడుల్లో 1.4 మిలియన్ల మహిళలు/పిల్లలు/వృద్ధులు శరణార్థులుగా మారడం చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా 110 మిలియన్ల బలవంతపు మానవ వలసలు జరిగాయి. శరణార్థుల్లో 50 శాతం వరకు ఉక్రెయిన్, సిరియా, అఫ్ఘానిస్థాన్ అభాగ్యుల ఉన్నట్లు తేలింది. ఈ ప్రాంతాల్లో మానవాళి, ముఖ్యంగా పిల్లలు, మహిళలు అత్యంత దయనీయ పరిస్థితుల్లో ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని కొన ఊపిరితో బతుకులు ఈడుస్తున్నారు. ఈ సంక్షోభాలతో ప్రపంచ జనాభా గత కొన్ని ఏండ్లు/మాసాలుగా ప్రభావితం కావడం, చమురు/ఆహార ధాన్యాలు/వంట నూనెల ధరలు చుక్కల్లోకి చేరడం గమనిస్తున్నాం. కనీసం 2025లోనైనా ఈ యుద్ధాలు, సంక్షోభాలకు సమాధానాలు దొరికి, ప్రభావిత జనాభా తిరిగి పూర్వపు స్థితికి చేరాలని కోరుకుంటున్నాం. సిరియాలో ఇటీవల అరాచక పాలన అంతం కావడంతో సత్వరమే ఆ దేశంలో న్యాయం, పునర్నిర్మాణం, వ్యక్తిగత స్వేచ్ఛ, సమాన అవకాశాల కల్పన జరగాలని ఎదురు చూస్తున్నాం. 2024లో హైతీ, మయన్మార్, యెమన్‌లలో ఏర్పడిన అస్థిరత్వానికి అంతర్జాతీయ చొరవతో పాటు 2025 చక్కటి పరిష్కారాలు చూపాలి.

వాతావరణ ప్రతికూల మార్పుల కట్టడికి సంబంధించిన కోప్-30 సదస్సును 2025లో బ్రెజిల్, బెలెమ్‌లో నిర్వహించనున్న వేళ ప్రపంచ మానవాళి వేయి కళ్లతో ఎదురు చూస్తున్నది. కార్బన్ ఉద్గారాల కట్టడి, హరిత గృహ వాయువులను తగ్గించడం, భూతాపాన్ని పరిమితుల్లో అదుపు చేయడం,పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, ప్యారిస్ ఒప్పందం ప్రకారం భూతాపాన్ని 1.5 డిగ్రీల లోపు కట్టడి చేయడం, అత్యధిక కార్బన్ ఉద్గారకాలకు కారణమైన దేశాలపై అదుపు బాధ్యతలను పెంచడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ విద్యుత్ వాహనాలను ఉపయోగానికి ప్రాధాన్యం ఇవ్వడం లాంటి అంశాల అమలుకు 2025 వేదిక కావాలి. కలుషిత నీటితో 2.1 బిలియన్ల పేదలు బతుకులు ఈడుస్తున్నట్లు తేలింది.

పురుషులతో సమానంగా మహిళలు, బాలికలకు ఉచిత నిర్బంధ విద్య, మాతాశిశు బాలికల ఆరోగ్య సంరక్షణ చర్యలు, మహిళలు/బాలికల కదలికలకు సమాన స్వేచ్ఛ ఇవ్వడం, బాలికలను కార్మికులుగా మార్చడాన్ని నిరోధించడం, బాలికలు/మహిళల అక్రమ రవాణాతో పాటు వేశ్య వృత్తిలోకి నెట్టడం, ఉద్యోగ ఉపాధుల్లో లింగ సమానత్వ వేతనాలు చెల్లించడం, మహిళలకు నిర్ణయాధికారాలు ఇవ్వడం, వంటింటి కుందేలును బయటకు రప్పించడం, మహిళా లోకానికి నాయకత్వ బాధ్యతలు అప్పగించడం లాంటి ప్రధాన అంశాల్లో చొరవ చూపడానికి 2025 వేదిక కావాలి. రెండవ ప్రపంచ యుద్ధం నేర్పిన గుణపాఠాల నేపథ్యంలో 1945లో ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేయడం చూసాం. నాటి నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా అనేక వాంఛనీయ, అవాంఛనీయ మార్పులు చోటు చేసుకున్నాయి. నేటి ప్రపంచ మానవాళి అవసరాలకు అనుగుణంగా ఐరాస తన పంథాను మార్చుకొని ప్రపంచ శాంతికి బాటలు వేయడానికి 2025లో నాంది పలకాలి. ఇప్పటి వరకు ఐరాస పాత్ర చాలా పరిమితంగానే ఉందని, రానున్న రోజుల్లో అయినా సకారాత్మక మార్పుల దిశగా తన పాత్రను నిర్వహించాల్సి ఉంది. నేడు జరుగుతున్న రెండు భీకర యుద్ధాలను అదుపు చేయడం, పలు దేశాల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన కట్టడి చేయడం లాంటివని తక్షణావసరాలుగా ఐరాస భావించి ముందడుగులు వేయాలి.

మనిషి స్థానాన్ని రోబోలు ఆక్రమించనున్నాయి. సాంప్రదాయ జీవనశైలి, వర్తక వ్యాపారాలను రానున్న రోజుల్లో కృత్రిమ మేధ లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంతో ప్రభావితం చేయనున్నది. పనిలో వేగం పెరగడానికి ఏఐ సాంకేతికలను సన్మార్గంలో వినియోగించాల్సి ఉన్నది. నేటి ఆధునిక డిజిటల్ ఏఐ యుగంలో శాస్త్ర సాంకేతిక ఆయుధాలను దుర్వినియోగం చేస్తే మానవాళికి ఎంతో నష్టం వాటిల్లనున్నది. నేటి యుగంలో ఏఐ అనువర్తనాలు లేని రంగం లేదు. పొద్దున లేవగానే పళ్లు తోసుకోవడం నుంచి హుమనాయిడ్ రోబోటిక్స్‌తో ఇంటి పనులు చేయించే వరకు ఏఐ తన పనితనాన్ని చూపుతున్నది. మనిషి చేస్తున్న ప్రతి పనిని ఏఐ చేయడానికి సిద్ధం అయ్యింది. అమెజాన్ కంపెనీ ఇప్పటికే 7.5 లక్షల రోబోలనా వివిధ పనులకు పురికొల్పడం జరిగిందనే విషయం తెలుసుకోవాలి. కొరియా ప్రాంతం వేడెక్కడం, అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక కావడంతో పెను సంచళనాత్మక నిర్ణయాలు తీసుకోవడం, దక్షణ చైనా సముద్రంలో పరిణామాలు, మిడిల్ ఈస్ట్‌లో చెలరేగుతున్న సంక్షోభాలలతో పాటు గత కొన్నేళ్లుగా మానవాళిని వెంటాడుతున్న పేదరికం, ఆకలి చావులు, ప్రజారోగ్య పరిరక్షణ, నీటి కాలుష్యం, నగరాల్లో గాలి కాలుష్యం, నేల ఎడారీకరణ, మానవ హక్కుల హననాలు, జీవ వైవిధ్య విధ్వంసాలు, అణ్వాయుధాల ప్రయోగాలు, దివ్యాంగుల సమస్యలు, ఆర్థిక అసమానతలు, అవిద్య, నిరుద్యోగం, హింస, విపత్తుల దాడి, మానవ వలసలు, బాలల హక్కులు, అవినీతి చెదలు, ఇస్లామిక్ తీవ్రవాదం లేదా ఉగ్రవాదం, వేర్పాటువాదం, సైబర్ నేరాల విష వలయాలు, అంటువ్యాధుల దాడి, కోవిడ్-19 లాంటి మహామ్మారుల ఆగమనాలు లాంటివి 2025లో తమ తీవ్ర ప్రతాపాన్ని చూపకముందే విశ్వ మానవాళి మేల్కొని, తమ కర్తవ్యాలను తెలుసుకొని, తమ సుస్థిర భవితను తామే రచించుకోవాలి.



# మోడీ-ట్రంప్ కౌగిలింతలు భారత్ ప్రతిష్టను పెంచవు

మొదటి పేజీ తరువాయి

అమెరికాకు ముఖ్యమైనదీ,అమెరికా భారత్‌కు ముఖ్యమైనదన్న వాదనలు కూడా వినిపిస్తాయి.

సమ ఉజ్జీలు అన్న వాదనను ప్రశ్నించేది రెండో కోణం. ట్రంప్ మరెవ్వరినీ తనకు సమ ఉజ్జీ అని అంగీకరించరు. నిజానికి ట్రంప్ రెండోసారి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అమెరికా పర్యటించిన రెండు దేశాల నేతలూ అంతర్జాతీయ వ్యూహంలో అమెరికాకు జూనియర్ భాగస్వాములే. ఒకరు ఇజ్రాయెల్ అధ్యక్షులు, మరొకరు జపాన్ ప్రధాని. అమెరికా ప్రత్యక్ష సహకారం వల్లనే ఇజ్రాయెల్ ఇరుగుపొరుగు దేశాలతో చేస్తున్న యుద్ధాల్లో బతికి బట్టకట్టగలిగింది. గెలిచిన దేశాలను ప్రపంచంలోని అతి పెద్ద రియల్ ఎస్టేట్ డీలర్‌కు అమ్మటానికి ఈ పర్యటనను ఉపయోగించుకున్నారు.

ఇక జపాన్ ప్రధాని. ట్రంప్‌తో ఫోటో దిగితే దేశీయ రాజకీయాల్లో తనకు నాలుగుమార్కులు పడతాయని ఆశగా ఎదురు చూస్తున్న నాయకుడు షిగెరు ఇషిబా. ట్రంప్ మొదటి దఫా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తలుపుతట్టిన జపాన్ ప్రధాని షింజో ఆబెకు ఇషియా పాలిపోయిన ప్రతిబింబమే. ట్రంప్‌తో జపాన్‌కు కలిగే ప్రయోజనం ఏమిటన్న విషయంలో కనీసం షింజో ఆబెకు కొన్ని ప్రశ్నలన్నా ఉన్నాయి. ఇప్పట్లో ఆయన పదవికి వచ్చిన ముప్పేమీ లేదు. చైనా ప్రీమియర్ షీ జిన్‌పింగ్‌కు తొలి ఆహ్వానం పంపుతాడేమో అన్న ఆందోళనతో బిక్కచచ్చి ఉన్నాడు ఇషిబా. చైనా కోసం జపాన్‌ను అమెరికా పసిఫిక్ సముద్రంలో ముంచుతాడా, అమెరికా, చైనాల జోడి తూర్పు తీరంలో జపాన్ పలుకుబడిని కట్టడి చేస్తుందా వంటి భయాలున్నాయి ఇషిబాకు.

**స్వతంత్ర శక్తిగా భారత్..**

అమెరికాతో గోక్కుంటే తమకు జరిగే నష్టమేమిటో తెలిసిన దేశాలు జపాన్, ఇజ్రాయెల్. భారతదేశం విశ్వబంధు అని చెప్తారు. ఈ రెండు దేశాల రక్షణ వ్యవస్థలు అమెరికాపైనే పూర్తిగా ఆధారపడి ఉంటాయి. అందువల్లనే ఈ రెండు దేశాలూ అమెరికాకు జూనియర్ భాగస్వాములుగానే వ్యవహరిస్తున్నాయి. చతుర్భుజిలో ఆస్ట్రేలియా, జపాన్‌లు అమెరికాకు జూనియర్ భాగస్వాములుగానే ఉన్నాయి. ఈ కూటమిలో భారతదేశం ఒక్కటే తనదైన ఆలోచన, వ్యవహారశైలి కలిగి ఉన్న దేశం.

భారతదేశం విశ్వబంధు అని చెప్తారు. ఏమి ఆలోచించినా, ఏమి చేసినా దేశవాళీ శైలిలోనే చేస్తుంది. ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునే ప్రయత్నంలో ఒకటి రెండుసార్లు ఇతర దేశాల సహకారాన్ని తీసుకున్నా స్థూలంగా వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని పాటిస్తుంది. ఇజ్రాయెల్‌ను ఏర్పాటుచేసినట్లు పశ్చిమ దేశాలు భారతదేశాన్ని ఏర్పాటు చేయలేదు. తనదైన నాగరికత కలిగిన దేశం. దీర్ఘకాలం వలసపాలన కింద నలిగిన దేశం. వలసపాలనకు వ్యతిరేకంగా భారతదేశం సాగించిన మహోన్నత పోరాటం సామ్రాజ్యవాద, వలసవాద వ్యతిరేక పోరాటాలకు స్ఫూర్తినిచ్చింది. దక్షిణార్ధగోళంలో మనదేశమే నాయకురాలు. మన గొప్పతనం గురించి పక్కనపెడితే మనకున్న పరిమితులు, బలహీనతలు మనకున్నాయి. ట్రంప్ లాంటి నియంతృత్వ పోకడలున్న వ్యక్తితో వ్యవహరించేటప్పుడు ఎందుకు ఆందోళనకు గురవుతోంది?

అమెరికాతో నిలకడైన సంబంధాలు కోరుకోవడానికి ప్రధానంగా రెండు కారణాలున్నాయి. చైనా ఎదుగుదల నేపథ్యంలో ఆసియా ఖండంలో బలాబలాలు విషయంలో తనదంటూ పాత్ర పోషించాలన్న కాంక్ష భారతదేశానికి ఉంది. ఈ విషయంలో భారత్ అమెరికా దోస్తీ చైనాతో వ్యవహరించేటప్పుడు ఉపయోగపడుతుంది. అయితే ఇది ఉభయులకూ ప్రయోజనం కలిగించే అంశమే.

ట్రంప్ చైనా ప్రీమియర్ షీ జిన్పింగ్‌కు కాల్ చేసిమాట్లాడినందువలన మనం మరీ అంత కంగారు పడిపోయి హైరానా చెందాల్సిన అవసరంలేదు. అది కూడా అందరికీ కనిపించేలాగా. ఈ రెండు నెలల్లో భారతదేశం వ్యవహరించిన తీరు గురించి రానున్న పాకేతిళ్లపాటూ అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చిస్తూనే ఉంటారు. వాషింగ్టన్ కేంద్రంగా పని చేసే పీటర్సన్ ఇనిస్టిస్యూట్‌లోపని చేసే ఫ్రెడ్ బెర్గ్‌స్టన్ ప్రపంచం మొత్తం అమెరికా, చైనాల చెప్పుచేతల్లో ఉండాల్సి వస్తుందని అంచనావేశారు. ఈ కూటమికి కిమెరా అని పేరుకూడా పెట్టారు.

ఇంకా చెప్పాలంటే ఆ పరిస్థితులే వచ్చి అమెరికా చైనాలు మొత్తం ప్రపంచాన్ని చెరిసగం పంచుకుని ఏలాలనుకుంటే ఆపే శక్తి భారత్‌కు లేదన్న వాస్తవాన్ని మనం ఒప్పుకోవాలి. ఇప్పుడున్న ప్రపంచ శక్తుల పొందికతో జాగ్రత్తగా వ్యవహరించటంలోనే భారత్ ప్రయోజనాలు దాగి ఉన్నాయి. మనమేదో కొత్త అంతర్జాతీయ బలాబలాలను నిర్మించాలనుకోవటం సాహసమే అవుతుంది. అమెరికా చైనాల మధ్య ఉన్న వివాదాలు, సయోధ్యలను భారతదేశం తనదైన సామర్ధ్యంతో ఎదుర్కోవాలి. ఈ పరిస్థితుల్లో అమెరికా మనకు మిత్రదేశమే అని చెప్పుకునే ప్రయత్నంలో హడావుడిగా అమెరికా పరిగెత్తడటం, దానికోసం ఆందోళన చెందటం అవసరంలేని వ్యవహారం.

**అంతర్జాతీయ వాణిజ్య యుద్ధాలకు తెరతీస్తున్న ట్రంప్..**

అంతర్జాతీయ వాణిజ్య యుద్ధాలకు తెరతీయటానికి ట్రంప్ సిద్ధం కావటం భారతదేశం ఆందోళనకు మరోకారణం. అమెరికాతో భారతదేశానికి ఉన్న వాణిజ్యం వలన మన వాణిజ్యలోటు భారీఎత్తున పెరిగే ప్రమాదం ఏమీ లేదు. వాణిజ్యోత్పత్తులపై దిగుమతి సుంకాలు విధించినా మన దేశం నుండి అమెరికాకు ఎగుమతవుతున్న సేవారంగంపై అమెరికా ఆధారపడకతప్పదు. సేవారంగ వాణిజ్యం విషయంలో రెండు దేశాలకూ సమానపాత్ర ఉంటుంది. ఒకరికొకరు కావాల్సిందే. అమెరికాలో కూడా భారతదేశానికి చెప్పుకోదగ్గ స్థాయిలో లాబీంగ్ శక్తి ఉంది. ట్రంప్ చుట్టూ ఉన్న సహస్రకోటీశ్వరులే భారతదేశపు సాంకేతిక సామర్ధ్యంతో ప్రయోజనం పొందుతున్నారు.

అమెరికా గురించి మాట్లాడుకునేటప్పుడు భారతీయులకు వీసాలు, సాంకేతికపరిజ్ఞానం బదిలీ కీలకమైన అంశాలుగా ఉంటాయి. ఇది కూడా ఇద్దరికీ ప్రయోజనం కలిగించేదే. ఒక్క భారతదేశానికే కాదు. అందువల్ల వీసాల సంఖ్య పెంచటానికో, సాంకేతిక పరిజ్ఞానం సంపాదించటానికో శ్వేతసౌధం ముందు పడిగాపులుగాయాల్సిన అవసరం లేదు. ప్రచ్ఛన్నయుద్ధం తారాస్థాయిలో ఉండి ముఖాముఖీ చూసుకునే పరిస్థితి కూడా లేనప్పుడు సైతం భారతీయులకు వీసాలు వచ్చాయి. అమెరికా పారిశ్రామిక రంగానికి కావల్సిన మేధోసంపదను తరలించుకుపోవడానికి వెనకాడలేదు.

గత నాలుగు దశాబ్దాల్లో లక్షలాదిమంది భారతీయులు కావాలనే అమెరికా వెళ్లారు. వాళ్లకోసం ఏ ప్రభుత్వమూ ప్రత్యేకంగా బేరసారాలాడలేదు. మరోవైపున అమెరికాకు అనుంగు మిత్రుడుగా ఉన్న మోడీ ప్రభుత్వం అక్రమంగా ప్రవేశించారన్న పేరుతో బారతీయులకు బేడీలు వేసి తరలించటాన్ని అడ్డుకోలేదు. కనీసం నిరసన కూడా వ్యక్తం చేయలేదు. భారతీయులకు జరిగిన అవమానానికి నిరసన వ్యక్తం చేస్తే మిన్ను విరిగి మీదపడేదేమీ లేదు. దౌత్య పరిస్థితులు మెరుగుపడ్డ తర్వాత అమెరికా పర్యటనకు వస్తామని వాయిదా వేసుకుంటే దేశప్రతిష్ట మరింత పెరిగేది. అమెరికాలో పరిస్థితులు నిలకడ స్థితికి వచ్చేవరకూ ప్రధాని తన పర్యటనను వాయిదా వేసుకున్నా వచ్చే నష్టం ఏమీలేదు. ప్రతిచిన్నదానికీ అమెరికాపైనే ఆధారపడ్డ లాటిన్ అమెరికా దేశాలు, మెక్సికో, కెనడాలు ప్రదర్శించినంత బింకాన్ని సైతం భారతదేశం ప్రదర్శించేలకపోవటం విచారించదగ్గ విషయం.

ఇంతటి వివాదాస్పద సందర్భంలో ట్రంప్‌కు ప్రేమపావురాలను పంపటం వర్ధమాన దేశాల నేతగా భారతదేశానికున్న పేరు ప్రతిష్టలను మసకబారుస్తోంది. దక్షిణాఫ్రికాలో జరుగుతున్న జి20 సమావేశాలకు హాజరుకానని, దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని గుర్తించేందుకు తాను నిరాకరిస్తున్నానని అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో ప్రకటించారు. జి 20 సమావేశాలు ఏర్పాటు చేయటానికి ఊరూవాడా ఏకం చేసి మరీ ప్రచారం చేసిన కేంద్ర ప్రభుత్వం ఈ ప్రకటన పట్ల కనీసం పల్లెత్తిమాట అనలేకపోయింది. గ్రీన్‌లాండ్, గాజా లాంటి దేశాలను అమెరికా దురాక్రమణను ప్రశ్నించలేకపోవటం కూడా స్వతంత్ర దేశంగా మన దేశ ప్రతిష్టను మసకబారుస్తోంది. మన దేశం సర్వస్వతంత్రంగా వ్యవహరించగలుగుతుందన్న నమ్మకంతోనే అనేక దేశాలు ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో మనదేశానికి స్థానం దక్కాలని మద్దతు పలికారు. వలసవాదవ్యతిరేక వారసత్వాన్ని కొనసాగిస్తుందనీ,సాయుధ సైనిక కూటముల్లో చేరకుండా తటస్థంగా ఉంటుందనీ నమ్మాయి. నెతన్యాహూ లాంటి రక్తపిపాసి తర్వాత ట్రంప్‌ను కలిసేందుకు ఉవ్విళ్లూరటం మోడీకి గానీ, దేశానికి గానీ ప్రతిష్ట పెంచే చర్య కాదు.

# గంజాయితో పోలీసులకు పట్టుబడిన ఒడిషా దంపతులు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

చూడటానికి వారు ఉన్నత కుటుంబాలకు చెందిన దంపతులుగా కనిపిస్తూ గంజాయి రవాణాకు పాల్పడుతున్న ఒడిషా రాష్ట్రానికి చెందిన కిలాడీ దంపతులను మీల్స్‌కాలనీ, డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు మరియు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. ఈ ఘరానా దంపతుల నుండి సుమారు 6లక్షల రూపాయల విలువ గల 24కిలోల గంజాయి ప్యాకేట్లతో పాటు రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి మీల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ వెంకటరత్నం వివరాలను వెల్లడిస్తూ ఒడిషా రాష్ట్రానికి చెందిన గొగి శంకర్ దాస్ (39), పూర్ణిమ గొగిదాస్ (30) వీరూ ఇరువురు భార్యభర్తలు ప్రస్తుతం ఈ దంపతులు గుజరాత్ రాష్ట్రం సూరత్‌లో నివాసం వుంటున్నారు. కిలాడీ దంపతలు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ దంపతలు గంజాయిని ఒడిషా నుండి తీసుకవచ్చి సూరత్‌లో విక్రయించడం ద్వారా ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించాలనుకున్నారు. దీనితో నిందితులు గతంలో ఒడిషాలో పరిచయం వున్న ప్రదీప్ అనే గంజాయి స్మగ్లర్ల వద్ద ఈ దంపతులు గంజాయిని కోనుగొలు చేసి రహస్యంగా బ్యాగుల్లో భద్రపర్చి రైలు ద్వారా ముంబాయి మీదుగా సూరత్‌కు తరలించేవారు. ఇదే తరహలో కిలాడీ దంపతులు పలుమార్లు గంజాయిని సూరత్‌కు తరలించారు. ఇదే తరహలో నిందితులు ఈరోజు మధాహ్నం కోనార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తూ పోలీసులకు పట్టుబడుతామనే భయంతో నిందితులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో దిగి మరోమార్గంలో ముంబాయి వేళ్ళేందుకు మూడువ ప్లాట్‌ఫారం నుండి బయటికి పోయేందుకు ప్రయత్నిస్తుండగా అదే సమయంలో డ్రగ్స్ కంట్రోల్ టీంతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మీల్స్‌కాలనీ ఎస్.ఐ సురేష్ నిందితులను అనుమానంతో అదుపులోకి తీసుకోని తనీఖీ చేయగా వారి బ్యాగుల్లో గంజాయిని గుర్తించిన పోలీసులు దంపతులను అరెస్టు చేసిన పోలీస్ స్టేషన్‌కు తరలించారని మీల్స్ కాలనీ ఇన్స్‌స్పెక్టర్ తెలియజేసారు.




# మహా శివరాత్రికి ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ఏర్పాట్లపై సంబంధిత శాఖల ఆధికారులతో సమీక్షించిన కలెక్టర్**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

మహా శివరాత్రి పండగ పర్వదినం నేపథ్యంలో ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ నెల 26 వ తేది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్ల పై శుక్రవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల ఉన్నతాధికారుల తో జరిగిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా విస్తృత చర్యలు చేపట్టాలని అన్నారు. వరంగల్ లోని ఆలయాల్లో దేవాదాయ శాఖ ద్వారా కాశీ విశ్వేశ్వరస్వామి, స్వయంభూ దేవాలయం, ఆకారపు బొమ్మలగుడి, దుర్గేశ్వరాలయం, భోగేశ్వసరాలయం తదితర ఆలయాల్లో ఆలయ సాంప్రదాయాల ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హెూమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్‌మెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. తాగునీరు వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయాల ప్రాంతంలో గల అప్రోచ్ రోడ్లు సరిగా ఉన్నాయా లేదో క్షేత్ర స్థాయి లో పరిశీలించి మరమత్తులు చేపట్టాలని జిడబ్ల్యూ ఎంసీ అధికారులను ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా, ఆలయాల వద్ద వైద్య శిబిరాలు, అగ్నిమాపక నిరోధకాలు, తగినంత బందోబస్తు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సునీత, ఈఓ రత్నాకర్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, బల్దియా ఉప కమిషనర్ ప్రసన్నరాణి, ఈఈలు మహేందర్, శ్రీనివాస్ ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, పోలీసు ఎస్ఐ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.




# వాల్యూ జోన్‌పై చర్యలు శూన్యమేనా..

**అధికారులు కదలకపోవడంలో ఆంతర్యమేమి**

**చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్నారు**

**సామాన్యులపై ఉక్కుపాదం మోపుతున్న అధికారులు వాల్యూ జోన్‌ను రక్షిస్తున్నారు**

**నాచారం (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో అక్రమ కట్టడనిర్మాణాలపై మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నట్టు డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. జై భీమ్ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ మున్సిపల్ ఉన్నతాధికారులకు వినతి పత్రం సమర్పించి వాల్యూ జోన్ పై చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ అధికారులకు ఏమాత్రం కదలడం లేదని తీవ్రంగా విమర్శించారు.హైదరాబాద్ ప్రాంతంలో హైడ్రా విజృంబిస్తుంటే మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలకు సహకరిస్తుండడం ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలన్నారు. నిర్మాణానపతులలో అక్రమం జరిగిందని దానివల్లనే వాల్యూజోన్ నిర్మాణం అక్రమమైనదని నిర్మాణపై అనేకసార్లు స్థానికులు అభ్యంతరాలు వ్యక్తపరచడమే కాకుండా ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ప్రజలకు అసౌకర్యవంతమైన నిర్మాణంపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం అంతర్గతంగా కుదురుతున్న పైసల రహస్య ఒప్పందమేనని నమ్మాల్సి ఉంటుందన్నారు.విచారించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వాల్యూ జోన్ వైపునకు కూడా వెళ్లకపోవడం అధికారుల పరిపాలనపై అభ్యంతరకరమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అధికారులు అక్రమ నిర్మాణాన్ని పెంచి పోషిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నామన్నారు.వాల్యూ జోన్ పై చర్యలు తీసుకోకుండా నిమ్మకు నేరెత్తినట్టుగా వివరిస్తున్న అధికారులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరినారు.వాల్యూ జోన్ లాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వం విలువలు తగ్గినట్లు అవుతుందన్నారు.త్వరలో వాల్యూ జోన్ పై హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ కు లిఖితపూర్వకంగా వినతి పత్రం ఇవ్వబోతున్నట్లు తెలిపారు.

# విశ్వవిద్యాలయ ప్రతిష్టను పెంచదానికి సదస్సులు దోహదపడుతాయి

**విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సమిష్టితత్త్వం, సమన్వయంతో పెద్ద పెద్ద జాతీయ స్థాయి సదస్సుల నిర్వహణ సాధ్యం అని నిరూపించిన కాకతీయ యూనివర్సిటీ అని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ చరిత్ర, టూరిజం మేనేజ్మెంట్ విభాగ ఆచార్యులు ఆచార్య టి. మనోహర్ సారధ్యంలో నిర్వహించిన 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్, 49 వ ఎపిగ్రాఫికల్ సొసైటీ వార్షిక సమావేశం, 43 ప్లేస్ నేమ్స్ సొసైటీ వార్షిక సమావేశంకు సంబందించిన దృశ్యమాలిక (ఆల్బమ్) ను సమర్పించిన సందర్బంగా విభాగ అధ్యాపకులతో మాట్లాడారు, విశ్వవిద్యాలయం ఎంత పెద్ద సదస్సు అయిన నిర్వహించగల మానవ వనరులు, ఇతర వనరులు విశ్వవిద్యాలయంకు ఉన్నాయని గుర్తు చేసారు, ఇటువంటి కార్యక్రమాలు విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింత పెంచుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో పాటు, విభాగ అధిపతి డాక్టర్ సిహెచ్. రాజ్ కుమార్, డాక్టర్ ఎం. కృష్ణ సుమంత్, డాక్టర్ కే. నాగేశ్వర్ రావు, డాక్టర్ కే. వి.ఎస్. నరేందర్, డాక్టర్ బి. శ్రీధర్, డాక్టర్ ఎ. కుమార్ పాల్గొన్నారు.

# స్విమ్మర్ రాజు 380వ అన్నదాన కార్యక్రమం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో గుళ్లపల్లి గౌతం – సరిత దంపతుల సహకారంతో లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల ఆటోనగర్, వరంగల్ లో ఉన్న చిన్నారులకు 380వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుళ్లపల్లి గౌతం – సరిత, హంసిని, ప్రజ్వాల్, విజయ లక్ష్మి, వినోద, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# యువతకు ఉపాధి కల్పించే వనరుగా పర్యాటక శాఖ ప్రణాళికలు ఉండాలి

సీఎం రేవంత్ రెడ్డి

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడమే కాకుండా ఎక్కడికక్కడ యువతకు ఉపాధి కల్పించే వనరుగా పర్యాటక శాఖ ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. ఘనమైన తెలంగాణ చరిత్రను వర్తమానానికి అనుసంధానిస్తూ.. భవిష్యత్‌కు బాటలు వేసేలా పర్యాటక శాఖను తీర్చిదిద్దాలని సూచించారు. పర్యాటక శాఖ కార్యాచరణపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారుల సమావేశంలో సమీక్షించారు. పర్యాటకులను ఆకర్షించే వనరులు తెలంగాణలో ఉన్నప్పటికీ గతంలో సరైన ప్రణాళికలు అమలు చేయని కారణంగా ఆ రంగంలో ఆశించిన ప్రగతి కనిపించలేదని చెప్పారు. పర్యాటక శాఖ పాలసీకి తుది రూపు ఇచ్చే సమయంలో అటవీ, ఐటీ, విద్యుత్, టీజీ ఐఐసీ, వైద్య, క్రీడల శాఖలతో సమన్వయం చేసుకోవాలని, ఒక శాఖ విధానాలు మరో శాఖ విధానాలకు ఆటంకంగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే వారికి ప్రోత్సాహకాలు కల్పించాలి. నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్‌లో బోట్ హౌస్ అందుబాటులో ఉంచాలి. డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు తెలంగాణను వేదికగా మార్చాలని సూచించారు. ఆలయాలు, పులుల అభయారణ్యాలకు పర్యాటకంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని గుర్తుచేస్తూ ఆ దిశగా దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం, సలేశ్వరం, రామప్ప వంటి ఆలయాలు, మల్లెల తీర్థం, బొగత జలపాతాలు, బౌద్ధ స్తూపాలు, జైన ఆలయాలు ఇలా ప్రతి పర్యాటక ప్రదేశంలో వసతులు మెరుగుపర్చడంతో పాటు సరైన ప్రచారం కల్పించాలని సూచించారు. భువనగిరి కోట రోప్ వే పనులపైనా సీఎం ఆరా తీశారు. భూ సేకరణలో కొంత జాప్యం జరిగిందని, ఇప్పుడు భూ సేకరణ పూర్తయినందున త్వరలో టెండర్లు పిలుస్తామని అధికారులు సీఎంకి వివరించారు. రోప్ వే పనులకు టెండర్లు పిలవడంతో పాటు కోటపై ఉన్న చారిత్రక కట్టడాల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు పర్యాటక శాఖలో ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం అన్నారు. వైద్య అవసరాలకు విదేశాల నుంచి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యాటకుల్లా వచ్చిపోయేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యాటక శాఖకు బడ్జెట్ కేటాయింపులు పెరిగేలా చూస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

రాష్ట్ర విద్య శాఖ సెక్రటరీ యోగితా రాణా

పిఎం-శ్రీ సర్వశిక్షఅభియాన్ నిధుల వినియోగం అభివృద్ధి పనుల పురోగతి పై జూమ్ ద్వారా సమీక్షా

జుమ్ మీటింగ్ ద్వారా సమీక్షాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు కు వేగవంతంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్య శాఖ సెక్రటరీ యోగితా రాణా అన్నారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో జరిగిన జూమ్ సమావేశం లో వరంగల్ కలెక్టరేట్ నుండి కలెక్టర్ డా.సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రటరీ మాట్లాడుతూ పీఎం శ్రీ (ప్రై మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) సర్వ శిక్ష అభియాన్ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు మంజూరైన నిధులను వివిధ వసతుల కల్పనకు సత్వరమే వినియోగించాలన్నారు. పీఎం శ్రీ పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు వివిధ స్ఫూర్తిదాయకమైన, విజ్ఞాన, కథల పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపిక చేసిన ప్రతి పాఠశాలలో మ్యూజికల్ బ్యాండ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ పాఠశాలల్లో క్రీడోత్సవాలు, వార్షికోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ పాఠశాలల్లోని విద్యార్థులను విజ్ఞాన యాత్రలో భాగంగా చారిత్రక ప్రదేశాలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను దర్శించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో గ్రీన్ ఫండ్ కింద కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సర్వశిక్షణాభియాన్ పథకం క్రింద జిల్లాలకు కేటాయించిన నిధులను కూడా త్వరితగతిన వెచ్చించి జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమగు సదుపాయాలు కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధిలో పీఎం శ్రీ పథకం కింద 16 పాఠశాలలను ఎంపిక చేసి ప్రభుత్వం కేటాయించిన నిధుల ద్వారా చేపట్టిన పనుల్లో కొన్ని పూర్తయినాయని, కొన్ని పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అదేంవిధంగా సర్వ శిక్ష అభియాన్ క్రింద మంజూరైన నిధులను కూడా ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా పాఠశాలలకు అభివృద్ధి పనుల చెల్లింపు నిమిత్తం నిధులను కూడా కేటాయించినట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబాల వైన్స్ మద్యం మత్తులో గొడవ

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమలాపూర్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల గ్రామంలోని వైన్స్ పర్మిట్ రూం మద్యం మత్తులో గొడవ. స్థానికుల కథనం ప్రకారం పర్మిట్ రూంలో మద్యం సేవిస్తున్న కొందరు యువకుల మధ్య మాట మాట పెరిగి కొట్టుకొంటుండగా అంబాల గ్రామ వాసులు మధ్యలో వెళ్ళగా వారిని గొడవ చేస్తున్న వ్యక్తి బీరు సీసాతో ఇద్దరు వ్యక్తులపై దాడిచేసినట్లుగా సమాచారం... అనంతరం అంబులెన్స్ కి కాల్ చేసి హాస్పిటల్ కి తీసుకెళ్లినట్లు గా సమాచారం... పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## సమస్య వుంటే నీ శ్రేయోభిలాషులకు తెలియజేయండి

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్




విధి నిర్వహణలో గాని లేదా ఏద్కెనా వ్యక్తిగత సమస్యలతో ఒత్తిళ్లకు గురౌవుతే నీ శ్రేయోభిలాషులకు లేదా నీ స్నేహితులకు తెలియజేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. విధినిర్వహణతో పాటు వ్యక్తిగతంగా ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లను నియంత్రించడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు శుక్రవారం పోలీస్ కమిషనరేట్‌లోని రుద్రమదేవి ప్రాంగణంలో నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో పాటు పరిపాలన విభాగం అధికారులు సిబ్బంది పాల్గోన్న ఈ సదస్సుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ ఉద్యోగులకు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుంది. క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చుని. కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసి ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని. కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వుంటుందని. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని, ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని, ఒత్తిళ్లు అధిగమించేందుకుగాను రోజు కొద్ది సేపు వ్యాయామం లేదా యోగకు సమయాన్ని కేటాయించాలని, మీ భావాలను ఇతరులతో పంచుకోండి, ఆరోగ్యకరమైన అహారపు అలవాట్లు చేసుకోవడంతో పాటు, ఆరోగ్యానికి హానీ కలిగించే అలవాట్లకు దూరంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీసులకు సూచించారు. అంతకుముందుగా నగరానికి చెందిన మనస్తత్వవేత్తలు డా.జ్యోతి, స్వరూప, బెన్‌సన్‌లు మానసిక ఒత్తిళ్లను ఏవిధంగా నియంత్రించుకోవాలని పోలీస్ సిబ్బంది, అధికారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రవీందర్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, ఏసిపిలు జితేందర్ రెడ్డి, మధసూధన్, నాగయ్య, అనంతయ్య, ఏఓ రామకృష్ణతో పాటు ఆర్ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## విజయ తెలంగాణ పుస్తకావిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి




హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

వేలాది మంది యువకులు, విద్యార్థుల త్యాగాలు, సబ్బండ వర్ణాల మద్దతుతోనే తెలంగాణ ఉద్యమం విజయవంతమైందని, అలాంటి ఉద్యమ చరిత్రను ఏ కొందరు వ్యక్తులో తమకు అనుకూలంగా మలచుకోవాలని ప్రయత్నించినప్పుడు, నిజంగా త్యాగాలు చేసిన సిసలైన ఉద్యమకారులకు సంబంధించిన చారిత్రక వాస్తవాలను లిఖించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సుదీర్ఘమైన తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రజల కోణాన్ని ఆవిష్కరించిన పుస్తకం 'విజయ తెలంగాణ' (విజయ తెలంగాణ బుక్) అని, ఇలాంటి రచనలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందని అన్నారు. మలి దశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన తెలంగాణ యోధుడు, మాజీ మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ రచించిన 'విజయ తెలంగాణ' పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావుతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ పలు అంశాలను ప్రస్తావించారు. వ్యక్తిగతంగా నేను చాలా అభిమానించే నాయకుల్లో దేవేందర్ గౌడ్ అగ్రస్థానంలో ఉంటారు. విజయ తెలంగాణ వారి స్వీయ చరిత్ర కాదు. తెలంగాణ ఉద్యమ చరిత్రను ప్రజల కోణంలో పొందుపర్చిన పుస్తకం ఇది. ఉద్యమ చరిత్రను కొంత మంది తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేశారు. అందుకే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, యువకుల త్యాగాలను చరిత్రగా లిఖించాలని మరోసారి కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దేవేందర్ గౌడ్ ఆ నాడు తీసుకున్న నిర్ణయాలు, చేసిన పోరాటాలు సాహసోపేతమైనవి. గోదావరి జలాల తరలింపు కోసం దేవేందర్ గౌడ్ ఆ నాడు చేసిన పాదయాత్ర ఫలితంగానే 'ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు'కు ఆమోదం లభించింది. తెలంగాణ అంటే టీజీ అని రాయించింది దేవేందర్ గౌడ్ గారే. ఉద్యమంలో యువకులు బండ్ల పైనే కాదు, గుండెలపైనా టీజీ అని రాసుకున్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రజా ప్రభుత్వం రాగానే టీఎస్ ను టీజీ గా మార్చాం. రాష్ట్రం ఏర్పడిన పదేండ్ల తర్వాత జయ జయహే తెలంగాణ పాటను అధికారిక గీతంగా గుర్తించడంగానీ, తెలంగాణ ఉద్యమంలో సర్వస్వం త్యాగం చేసిన 9 మంది ఉద్యమకారులకు ఇంటి స్థలం, ఆర్థిక సహాయ ప్రకటన వంటి నిర్ణయాలు ప్రజలు కోరుకున్న విధంగానే తీసుకున్నాం. తుల్ల దేవేందర్ గౌడ్ లాగా విలువలతో కూడిన నాయకుల సంఖ్య తెలంగాణ రాజకీయాల్లో పెరగాల్సిన అవసరం ఉంది అని ముఖ్యమంత్రి అన్నారు.

## కంతాత్మకూర్ పోలీస్ చెక్ పోస్ట్ తనిఖీ చేసిన వరంగల్ సీపీ

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్



అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తీసుకున్న చర్యల్లో భాగంగా కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులో ఒకటైన కంతాత్మకూర్ చెక్ పోస్ట్‌ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ శుక్రవారం రాత్రి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు ఎన్ని ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగింది, ఎన్ని కేసులు నమోదు కాబడ్డాయని సీపీ ఆత్మకూర్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌ను అడిగి తెలుసుకున్నారు.

## తమిళనాడులోని అయ్యా స్వామి చేతులు నరికిన నిందితులకు ఉరిశిక్ష వేయాలి

బీఎస్పీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ డిమాండ్

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్



దళితులు బుల్లెట్ బండి నడపడమే శాపమా తమిళనాడులో శివగంగ జిల్లాకు చెందిన అయ్య స్వామి డిగ్రీ చదువుతున్నారు ఇటీవల తనకిష్టమైన బుల్లెట్ బండిని కొనుక్కొని కాలేజీకి వెళ్లే క్రమంలో ముగ్గురు అగ్రకుల యువకులు కులం తక్కువ వాళ్లు మీరు దళితులు బుల్లెట్ బండి ఎక్కి మా ముందే నడుపుతారా అట్టు ఆ ముగ్గురు యువకులు అగ్రకుల మదఖండ కావరం తో దళిత యువకుని రెండు చేతులు నరికారు గుర్రం ఎక్కడా అని దళితుని చంపడం ఖరీదైన కారులో తిరగాడని దళితుడిని చంపడం దళితుల పెళ్లిలో డీజే బ్యాండ్ పెట్టుకొని అంగరంగ వైభవంగా పెళ్లి చేసుకోకుండా ఉన్న ఈ సమాజంలో బ్రతుకుతున్నారు దళితులు అసలు ఈ దళితులకు స్వాతంత్రం వచ్చిందా అనడం ఒక బూటకం భారతదేశంలో దళితులకు రక్షణ ఉందా ఈ దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా ఇంకా దళితులకు రక్షణ లేకపోవడం ఎంత దారుణం ఇంకా కులం ఎక్కడిది అంటూ రిజర్వేషన్లు మీకు అవసరమా అని మొరిగే కుక్కలకు ఇలాంటి సంఘటనలు కనబడతలేవా అంబేద్కర్ సంఘాలతో అంబేద్కర్ పేరు చెప్పుకొని ఓట్లు నోట్లు దండుకునే మేము దళిత నాయకులను అంటూ సిగ్గు శరం లేని సన్నాసులు అగ్రకుల నాయకుల బూట్లు నాకి కాళ్ల కాడ పడి ఉండే చంచాల్లారా ఇకనైనా మేల్కొనండి రాజ్యాంగాన్ని మారుస్తామని పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ని అవమానించిన వ్యక్తులను తన సొంత రాజ్యాంగాన్ని నిర్మించుకోబోతున్నా కుతుబల పడుతున్న నాయకులను ఈ అంబేద్కర్ పేరు చెప్పుకునే చెంచాలు అన్ని పార్టీల్లో ఉండే నాయకులు మేధావులు తమ సొంత ప్రయోజనాల కోసం పకులాడుతూ రాజ్యాంగ విలువలు మర్చిపోయి ప్రజలకు ఏ రకంగా శ్రేష్ఠంగా లేరు వీళ్లను ప్రజలు గమనించాలి అంబేద్కర్ ఏం చెప్పాడు మనం ఏం చేస్తున్నా బోధించమంటే భజన చేస్తున్నాం సమీకరించమంటే సంఘాలుగా చీలిస్తున్నాము పోరాడమంటే పెత్తందారుల కాళ్ళపై పడుతున్నాము ఏమన్నా అంటే జై భీమ్ నినాదాలతో బ్రతికేస్తున్నాం దళితులంతా ఒక్కటే భారతదేశాన్ని ఏలాలి అంటూ బి.ఎస్.పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ వాక్యానించారు.

## వసతి గృహ అదనపు సంచాలకులుగా డాక్టర్ ఎ. నరేందర్, డాక్టర్ ఈ. సుజాతను నియమిస్తూ ఉత్తర్వులు జారి

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ విశ్వవిద్యాలయ వసతి గృహాలకు అదనపు సంచాలకులుగా ఫిజిక్స్ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఎ. నరేందర్, మైక్రో బయాలజీ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఈ. సుజాత ను ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు, వీరిని వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్. పి.రాజ్ కుమార్ పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.



# జనాభాకు తగ్గట్లుగా వస్తూత్పత్తి ఏదీ ?!

ద్రవ్యోల్బణం అరికట్టడానికి...దిగుమతులపై సుంకాలు తగ్గేలా చేయడానికి ముందుగా మన విదేశాంగ విధానం సమీక్షించుకోవాలి. దేశంలో వస్తూత్పత్తి పెరిగేలా చేఉకోవడంలో మనం చైనా నుంచి నేర్చుకోవాలి. వియత్నాం,క్యూబా, కొరియా లాంటి దేశాలు కూడా ప్రపంచంతో పోటీపడగలిగేలా వస్తూత్పత్తిలో ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికీ మనం ఎలక్ట్రానిక్ గూడ్స్ విషయంలో ప్రపంచ దేశాలపైనే ఆధారపడి ఉన్నాం. గూగుల్ సిఇవో, మైక్రోసాఫ్ట్ సిఇవోలు మనవారే ఉన్నా..ఈ రంగంలో మనం అంతగా రాణించడం లేదు. దేశీయంగా మన ఉత్పత్తులను పెంచుకుని మనం సుంకాలు విధించే స్థితిలో ఉంటే..అవి ప్రపంచ దేశాలకు అవసరమైతే మన డిమాండ్ పెరుగుతుంది. మేకిన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. దేశంలో మానవనరులు విపరీతంగా ఉన్నాయి. జనాభా 140 కోట్లు దాటి చైనాను మించి పోయాం. చైనా లాగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మనం ముందుకు పోవాలి. అందుకు అనుగుణంగా నిర్ణయాలు, ప్రోత్సాహకాలు అసవరం. మనదగ్గర పండే పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, ఎగుమతులు చేసుకునేలా సరళీకరణ విధానాలు రావాలి. అప్పుడే బియ్యం, మిర్చి, పత్తి వంటివి ఎగుమతి కాగలవు. అలా మన వస్తువులకు సుంకాలను మనమే విధించగలం. ఇప్పుడు అమెరికా సుంకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనకు అవసరమున్న వస్తువులనే దిగుమతి చేసుకుంటే సుంకాల బాధతో పాటు, విదేశీమారకం బాధ తప్పుతుంది. కానీ దేశంలో ఇన్నేళ్లయినా ఈ విషయంలో మనం స్పష్టతతో లేమా అన్న అనుమానం కలుగుతోంది. అందుకే విదేశాలు ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలు తీసుకునే నిర్ణయాలతో మన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నాం. చైనాలో అలాంటి పరిస్థితి మాత్రం కానరావడం లేదు. అందుకే అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో మన దేశంలోని సామాన్యులందరిపై ప్రభావం పడుతున్నది. సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇటీవల ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాలతో డాలర్ క్రమంగాబలపడుతున్నది.అదే క్రమంలో మన రూపాయి మరింత బలహీన పడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా నుంచి వేల కోట్లను యూఎస్‌కు తరలించుకుపోతుండడంతో మన స్టాక్‌మార్కెట్లు కుదేలవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్రమంగా పతనమై.. మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల రేట్లు పెరుగు తున్నాయి. దీంతో విదేశీ మరకాల నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసరాల రేట్లు పైకి ఎగబాకుతున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు గోల్డ్ వైపు చూస్తుండడంతో వాటి రేట్లు సైతం అనూహ్యంగా అందనంతగా పెరుగుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.100కు, గోల్డ్‌రేట్‌రూ.లక్షకు చేరుతుందని.. దీని వల్ల మనదేశంలోని సామాన్యులపై మరింత భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బంగారం ధరలు చుక్కలు చూపుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రోజురోజుకూ పతన మవుతున్నది. ఇటీవలి కాలంలో వేగంగా పడిపోతున్న రూపాయి మారకం విలువ ఫిబ్రవరి 5న 87.38 ఆల్ టైమ్ కనిష్టానికి చేరింది. గతేడాది నవంబర్6న అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌విజయం సాధించడంతో డాలర్ బలపడ్తూ వస్తున్నది. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నది. నవంబర్ 5న డాలర్‌తో పోలిస్తే రూ.84.16 గా ఉన్న రూపాయి విలువ క్రమంగా తగ్గుతూ డిసెంబర్19న 85 మార్క్ చేరింది. ట్రంప్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించాక దూకుడుగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో కేవలం నెలన్నర వ్యవధిలో డాలర్‌విలువ 2 రూపాయల మేర పెరిగింది. ఇటీవల ట్రంప్.. కెనడా, మెక్సికో దేశాల వస్తువులపై 25 శాతం, చైనా వస్తువులపై 10 శాతం దిగుమతి సుంకం విధించారు. దీంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు నెలకొని డాలర్ బలపడుతుండగా, డాలర్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న ఆసియా కరెన్సీలు పతనం అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ రాణిస్తుండడం, అక్కడ బాండ్లపై మంచి రిటర్న్ వస్తుండటంతో మన దగ్గర విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తున్నాయి. మన స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు జనవరి నుంచి ఇప్పటివరకు రూ.68,441 కోట్లకు పైగా వెనక్కి పట్టుకు పోయారు. దీని వల్ల స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోతోంది. డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయి బలహీనపడుతోంది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు దారుణంగా పెరిగిపోతున్నాయి. దీంతో దిగుమతులు ఖరీదవుతున్నాయి. మరోపక్క ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు, లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి, ఉద్యోగాల్లో కోత, సరకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. అటు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల మొత్తం పెరిగి తల్లిదండ్రులు తల పట్టుకుంటున్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడంతో మున్ముందు నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో దేశీయంగా మానవవనులను ఉపయోగించుకోవాలి. ఏదో ఒకపనిద్వారా ప్రపంచానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. దీంతో నిరుద్యోగం నిర్మూలించడంతో పాటు, వస్తూత్పత్తి పెరిగి, అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోగలం.

# స్థానిక ఎన్నికలే లక్ష్యంగా రాజకీయాలు

**బిసి నినాదంతో అడుగులేస్తున్న పార్టీలు**
**కులగణన సర్వే ద్వారా లబ్ది పొందాలన్న ఎత్తుగడలు**

**నిజామాబాద్,ఫిబ్రవరి14(జై భీమ్ డెస్క్):**

స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ అందరిదీ బిసిల దారిగా మారింది. బిసిలపై గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రేమను ఒలకబోస్తున్నారు. 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బిసి బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో అన్ని పార్టీలది బిసి దారి కావడం గుర్తించాలి. దీంతో రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అన్ని పార్టీలు ప్రధానంగా బీసీ, వర్గీకరణ అంశాలపై దృష్టి పెడుతున్నాయి. రాష్ట్రమంతా కులగణన చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్పులతడకగా మారిందని బిజెపి, బిఆర్ఎస్‌లు విమర్శిస్తున్నాయి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ఆయన మొత్తం బిసి గళాన్ని ఎత్తుకున్నారు. బీసీ నేతలు ఆర్. కృష్ణయ్య.. ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తీన్మార్ మల్లన్న కూడా బీసీ జపం చేస్తున్నారు. బీసీ ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా ఎత్తుగడలు వేస్తున్నారు. బీసీల విషయంలో వీరిని ఆయా పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు నడిపిస్తున్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తున్నది. ఎమ్మెల్సీ కవిత బిసి నినాదంతో రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఎలుగెత్తుతున్నారు. అందుకే స్థానిక ఎన్నికల్లో 'బీసీ' అంశమే ప్రధాన ఎజెండాగా ముందుకెళ్లేందుకు పార్టీలన్నీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. బీసీల అంశాన్ని కాంగ్రెస్ తనకు అనుకూలంగా మలుచుకుంటే .. బీఆర్ఎస్ మాత్రం అదే అస్త్రాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రయోగి స్తున్నది. కుల గణన ప్రక్రియ కాంగ్రెస్‌కు ప్రతికూలంగా చేసేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నది. కులగణన అంశంపై బీజేపీ పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నది. పార్టీ బలోపేతంతోపాటు రాష్ట్రంలో తమ పార్టీ పాగా వేసేలా వ్యూహాత్మక ఎత్తుగడ వేస్తున్నది. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తానని ఇప్పటికే ప్రకటించగా.. ఇక రాష్ట్ర అధ్యక్ష పదవిని సైతం బీసీకే ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. గతంలో బీజేపీ స్టేట్ చీఫ్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్ను÷- నియమించిన విషయాన్ని గుర్తు చేస్తున్నది. త్వరలో ప్రకటించబోయే స్టేట్ చీఫ్ కూడా బీసీ వ్యక్తే అనే సంకేతాలు ఇచ్చింది. కుల గణనపై చర్చలో భాగంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కూడా బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆరోపించారు. దీంతో బీసీల నుంచి మద్దతు లభిస్తుందని ఆ పార్టీ భావిస్తున్నది. పార్టీ లైన్‌కు భిన్నంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ అంశాన్ని ఎత్తుకున్నారు. ఏడాది క్రితమే యునైటెడ్ పూలే ఫ్రంట్ ఏర్పాటు చేసి బీసీ సంఘాలను ఏకం చేసే ప్రయత్నం చేశారు. తరచూ వారితో సమావేశమవుతూ కాంగ్రెస్ 42శాతం హామీపై ఒత్తిడి తేవాలని దిశానిర్దేశర చేశారు. బీసీ సంఘాలతో పలుమార్లు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సైతం ప్రభుత్వం వెల్లడించిన కుల గణన గణాంకాలను తప్పుల తడక అని విమర్శించారు. ఇటీవల హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో బీసీలతో కలిసి భారీ బహిరంగ సభ కూడా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కులగణన సర్వే వివరాలు వెల్లడించడంతో రానున్న స్థానిక ఎన్నికల్లో ఈ అంశం ప్రధానాస్త్రంగా మారింది. దేశంలో ఏ రాష్ట్రం కూడా కులగణన చేయలేదని, ఇచ్చిన మాటప్రకారం తాము చేసి చూపించామని ప్రజల్లోకి వెళ్లేందుకు కాంగ్రెస్ పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నది. సర్వేలో పాల్గొనని వారి కోసం 28 వరకు మరో అవకాశం ఇచ్చామని, దీనిని ఉపయోగించుకోవాలని బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ అంటున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం సర్వే చేసిందని చెబుతున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ.. కులగణన సర్వే తీరుపై విమర్శలు చేస్తున్నది. కులగణన సర్వే సరిగా చేయలేదని, బీసీ జనాభా లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని ప్రభుత్వాన్ని ఎండగడుతున్నది. ఇది బీసీ వ్యతిరేక సర్కార్ అంటూ ప్రజల్లోకి వెళ్లేందుకు బీసీ నేతలను సమాయత్తం చేస్తున్నది. కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బీజేపీ.. తెలంగాణలో గ్రామస్థాయి లోకి వెళ్లేందుకు బీసీ అంశాన్ని బ్రహ్మాస్త్రంగా వాడుకోవాలని చూస్తున్నది. భవిష్యత్తులో తమ పార్టీ గెలిస్తే బీసీ అభ్యర్థే ముఖ్యమంత్రి అని ఇప్పటికే ప్రకటించింది. అంతేకాకుండా, బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా బీసీలకు ఇచ్చి.. తద్వారా లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాలని వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నది. అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇటు కులగణన, అటు 4 పథకాలను ఒకే రోజు ప్రారంభించింది. ఇచ్చిన మాట అమలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగుతున్నది. ఇందులో భాగంగా శాస్త్రీయంగా, సమగ్రంగా, పకడ్బందీగా కుల గణనను నిర్వహించి.. బీసీలతోపాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓసీల జనాభా లెక్కలు తేల్చినట్టు ప్రభుత్వం ప్రకటించింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా కుల గణన చేశామని ఆ పార్టీ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులకు కులగణన డేటా ఉపయోగంగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్టుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను రాజకీయంగా కల్పిస్తామని, లీగల్ గా చిక్కులు వచ్చినా పార్టీపరంగా న్యాయం చేసి.. మాటకు కట్టుబడి ఉంటామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ఒకేరోజు ప్రారంభించింది. ఈ పథకాలను గడప గడపకూ అందించాలని ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం.. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేసింది. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతోపాటు వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధుల ద్వారా కుల గణన అంశంతోపాటు 4 పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి

తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి, పార్లమెంట్ ఎన్నికల్లో కోలుకోలేని దెబ్బ తగిలిన బీఆర్ఎస్ పార్టీ మళ్లీ ప్రజల్లో సానుభూతి సాధించుకుని, వచ్చే ఎన్నికలకు సిద్దంకావాలని చూస్తోంది. అందుకే ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంటున్నది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా కనీసం పరువు నిలుపుకోవాలని బీఆర్ఎస్ తన వ్యూహాలకు పదును పెట్టింది. ప్రభుత్వం బహిర్గతం చేసిన కుల గణన లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని ఆ పార్టీ బీసీ నేతలతో విమర్శలు చేయిస్తున్నది. ఈ సర్వే పెద్ద బోగస్ అంటూ బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నది. ఇది బీసీ వ్యతిరేక ప్రభుత్వమని ముద్ర వేసేందుకు బీసీలను ప్రధానాస్త్రంగా వినియోగించుకుంటున్నది. బీసీలకు కాంగ్రెస్ సర్కారు అన్యాయం చేస్తున్నదని, అందుకే జనాభా లెక్క తక్కువ చేసి చూపిస్తున్నదని, 42శాతం రిజర్వేషన్ హామీ తుంగలో తొక్కిందంటూ విమర్శలు గుప్పిస్తున్నది.

# పెళ్లిళ్లపై బంగారం ధరల ప్రభావం

**రోజురోజుకూ పెరుగుదలతో ఆందోళన**
**ధరలను అందుకోలేక పోతున్న సామాన్యులు**

**విజయవాడ,ఫిబ్రవరి14(జై భీమ్ డెస్క్):**

అసలే మాఘమాసం కావడంతో తెలుగు రాష్ట్రాల్లో మార్చి 26 దాకా లక్షలాది పెళ్లిళ్లు జరగనున్నాయి. దీంతో పెరిగిన బంగారం రేట్లను చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. క్రమంగా బంగారం ధరలు పెరుగుతూ హడలెత్తిస్తున్నాయి. పుస్తెలు చేయించడాని కే మూర్ఛ వచ్చేంతగా ధరలు పెరుగుతున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధర దాదాపు 80వేలకు చేరువలో ఉంది. వెండి ధర కిలోపై రూ.వెయ్యి పెరిగి రూ. లక్షా7వేలుగా నమోదైంది. ఎన్నడూ లేని విధంగా రూ.86 వేలు దాటిన బంగారం ధరలను చూసి అందరూ షాక్ కు గురవుతున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో జనవరి 1న 24 క్యారెట్ల బంగారం రూ.78వేలు, 22 క్యారెట్ల బంగారం రూ.71,500 పలికింది. నెల వ్యవధిలోనే బంగారం ధర రూ.8వేలకు పైగా పెరగడం గమనార్హం. అమెరికాలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక యూఎస్ డాలర్ బలపడ్తున్నది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియాలో తమ పెట్టుబడులను ఉపసంహారిం చుకుంటుండడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల బాటలో పయనిస్తున్నాయి. ఫలితంగా దేశీయ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెడ్తుండడం వల్లే గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. మున్ముందు 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష దాటడం ఖాయమని అంచనా వేస్తున్నారు. పెళ్లిళ్ల సమయంలో బంగారం రేట్లు అనూహ్యంగా పెరగడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. నిజానికి జనవరి 30న మాఘమాసం ప్రారంభమైంది. ఫిబ్రవరి 2 నుంచి మార్చి 26 వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది పెళ్లిళ్లు, గృహప్రవేశాలు జరగనున్నాయి. తెలుగిండ్లలో బంగారం లేకుండా పెళ్లిళ్లు జరగవంటే అతిశయోక్తి కాదు. ఆయా కుటుంబాలు తాహతును బట్టి పెళ్లి కూతుర్లకు, ఆడపడుచులకు తులాల కొద్దీ బంగారు ఆభరణాలు కొనడం ఆనవాయితీ. కానీ పెరిగిన బంగారం ధరలతో వధువుల తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. అలాగే పట్టుచీరలు, ఆహార పదార్థాలతో పాటు అన్ని వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

## లైబ్రరీ సైన్సు విభాగ గోడ పత్రిక విడుదల



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ సెంట్రల్ లైబ్రరీ, డిపార్టుమెంటు అఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సు అద్వర్యం లో ఒక రోజు జాతీయ సదస్సు "వన్ నేషన్ వన్ సబ్ స్క్రిప్షన్ (వన్ నేషన్ న్ సబ్స్క్రిప్షన్)" అనే అంశం పై ఫిబ్రవరి 21వ తేది (శుక్ర వారం) న నిర్వహిస్తునట్టు సెమినార్ డైరెక్టర్, విశ్వవిద్యాలయ లైబ్రరీ మెంబెర్ ఇంచార్జ్ ఆచార్య సి. జే. శ్రీలత, కన్వీనర్ డాక్టర్ బి. రాధిక రాణి ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించిన గోడ పత్రిక ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి అవిష్కరించినట్టు, ఈ కార్యక్రమంలో లైబ్రరీ అసిస్టెంట్ లు ఇజాక్ ప్రభాకర్, తేజావత్ జావేర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంత్ సేవాలాల్ జయంతి

**గిరిజనుల ఆరాధ్యంగా వెలుగొందిన మహానుభావుడు**

**అనంతపురం,ఫిబ్రవరి14(జై భీమ్ డెస్క్):**

భారతగడ్డపై పలు సందర్భాల్లో కారణ జన్ములు అనేకులు జన్మించారు. అలాంటి వారిలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఒకరు. సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా నిలిచాడు. 1739 ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో భీమా నాయక్, ధర్మిణి భాయి దంపతులకు జన్మించాడు. చిన్నతనం నుంచే ఆయనలో సేవాగుణం ఉండేది. ఆవులు కాయడానికి వెళ్ళేటప్పుడు తల్లి కట్టియిచ్చిన సద్దిని తాను తినకుండా ఆకలితో ఉన్నవాళ్లకు పెట్టేసేవాడు. తాను బంకమట్టితో రొట్టెలు చేసుకొని తినేవాడు. ఈ వింత ప్రవర్తన తల్లిదండ్రులకు, తండాలోని జనాలకు ఆశ్చర్యం కలిగించేది. జాతర్ల సమయంలో జంతుబలిని ఒప్పుకునేవాడు కాదు. 'ఒకవేళ అమ్మవారికి బలి ఇష్టమైతే నేనే బలై పోతాను' అని సేవాలాల్ అమ్మవారి కాళ్ల దగ్గర తన తలను ఉంచుతాడు. 'నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇవ్వమ'ని ప్రార్థిస్తాడు. అమ్మవారు కరుణిస్తుంది. 'నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు. అతని నాయకత్వంలో ప్రయాణించండి' అని జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి జగదాంబ మాతనే తన గురువుగా స్వీకరించాడు. ఆయన లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చాడు. 10 కోట్ల లంబాడా ప్రజలు ఎక్కడైనా ఒకే రకంగా నేడు మాట్లాడుకోగలుగుతున్నారంటే అది ఆచన చలవే అని చెప్పక తప్పదు. స్థిర నివాసం లేకున్నా తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజారాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు. 'సాతీ భవానీ పూజా విధానాలు ఆచరించే బంజారాల జాతికి ఆయనే దార్శనికుడు. రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు బంజారాలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారంతో బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యింది. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచిమార్గంలో నడిపించడానికి సేవాలాల్ అవతరించారు. ఆయన బోధనల ద్వారా బంజారాజాతి నడుచుకుంది. సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీరిలో 'పెరిఫర్' ఒకటి. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి. అహింస మహా పాపమని, మద్యం , ధూమపానం శాపమని హితవు పలికాడు. ఒకప్పుడు హైదరాబాదులో మశూచి వ్యాధి ప్రబలింది. సంత్ సేవాలాల్ మహారాజ్ ఉన్న బంజారా హిల్స్ ప్రాంతానికి మాత్రం ఆ వ్యాధి సోకలేదు. ఆయన మహిమను గుర్తించిన రాజు.. సేవాలాల్ ఆశీస్సులతో ఆ వ్యాధిని నిర్మూలించాడని చరిత్ర తెలుపుతోంది. సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ శ్రీ సేవాలాల్. మనిషి మనీషిగా ఎలా ఎదగాలో నేర్పినవాడు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలి. మహారాష్ట్రలోని పౌరాగఢ్ లో తుది శ్వాస విడిచారు. ఆయన జయంతి, వర్ధంతులను ఏటా అక్కడ ఘనంగా నిర్వహిస్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోంది. లంబాడీలు, బంజారాలు, సుగాలీలు, గ్వార్ భాయ్ అని పిలవబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా గోర్ బంజారాలుగా పేరుపొందారు. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ పక్షాన పోరాడిన వీరోచిత చరిత్ర బంజారాల సొంతం. దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నారని, సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారు. బంజారాలు ఎవరికీ హాని తలపెట్టేవారు కాదని, సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీకలనీ చరిత్ర ద్వారా తెలుస్తుంది.

## హంస వాహనంపై 9వ రోజు దర్శనమిచ్చిన రంగనాథుడు

గుత్తి : గుత్తి మండలం తొండపాడు శ్రీ బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా 9వ రోజు శుక్రవారం ఆలయంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారి మూలమూర్తికి పవిత్ర గంగ జలాలతో అభిషేకాలు నిర్వహించారు. శుక్రవారం సాయంకాలం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేకంగా హంస వాహనంపై ఊరేగింపు నిర్వహించినట్లు ఆలయ ఈఓ రామాంజనేయులు తెలిపారు.

## దామోదర సంజీవయ్య చిత్రపటానికి నివాళులర్పించిన ఎస్పీ

**పుట్టపర్తి :** శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం దామోదర సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ. వి రత్న దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సంజీవయ్య 1921 ఫిబ్రవరి14న కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో సాధారణ మైన ఒక దళిత కుటుంబంలో జన్మించి కర్నూల్, అనంతపురంలో కూడా విద్యాభ్యాసాన్ని అభ్యసించడం జరిగిందన్నారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# ఇంట్లో ఎంత బంగారం



భారతదేశంలో బంగారాన్ని కొనుగోలు చేసే సంప్రదాయం చాలా పాతది. ప్రజలు బంగారం కొని ఇంట్లో భద్రపర్చుకుంటారు. మన దేశంలో బంగారాన్ని పెట్టుబడిగా మాత్రమే కాకుండా సంప్రదాయంగా కూడా చూస్తారు. అందుకే ఏ శుభకార్యమైనా బంగారాన్ని కొనుగోలు చేసే ఆచారం ఉంది. మహిళలకు ఇది అలంకారమైనప్పటికీ, చాలా మంది దీనిని కష్టకాలంలో ఉపయోగపడే ఆస్తులుగా కూడా చూస్తారు. భద్రతను దృష్టిలో ఉంచుకుని చాలా మంది బ్యాంకు లాకర్‌లో బంగారాన్ని ఉంచుతున్నారు. అయితే ఇంట్లో ఎంత బంగారాన్ని ఉంచుకోవచ్చో తెలుసా? పరిమితికి మించి బంగారం ఉంచితే ఏమౌతుందో తెలుసా? బంగారం అమ్మితే పన్ను కట్టాల్సిందేనా? పూర్తి వివరాలు తెలుసుకుందాం. భారత ప్రభుత్వ ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం.. ఇంట్లో బంగారాన్ని ఉంచుకోవడానికి పరిమితి ఉంది. దీని ప్రకారం, ఈ పరిమితి స్త్రీలకు, పురుషులకు భిన్నంగా ఉంటుంది. జదీఋ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్) నిబంధనల ప్రకారం, మీరు ఇంట్లో కొంత మొత్తంలో బంగారాన్ని మాత్రమే ఉంచుకోవచ్చు. మీరు ఈ నిర్ణీత పరిమితి కంటే ఎక్కువ బంగారాన్ని ఇంట్లో ఉంచుకుంటే, మీరు దానికి సంబంధించిన రుజువును అందించాలి. బంగారం కొనుగోలు మొదలైన వాటికి సంబంధించిన రశీదులు మీ వద్ద ఉండాలి. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం, వివాహిత మహిళలు తమ వద్ద 500 గ్రాముల బంగారాన్ని ఉంచుకోవచ్చు. పెళ్లికాని మహిళలకు ఈ పరిమితిని 250 గ్రాములు మాత్రమే. అదే సమయంలో, పురుషులు 100 గ్రాముల బంగారాన్ని మాత్రమే ఉంచుకోవడానికి అనుమతిస్తారు. మీరు డిక్లేర్డ్ ఆదాయం లేదా పన్ను రహిత ఆదాయం నుండి బంగారాన్ని కొనుగోలు చేసి ఉంటే లేదా మీరు చట్టబద్ధంగా బంగారాన్ని వారసత్వంగా పొందినట్లయితే, మీరు దానిపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. నిబంధనల ప్రకారం, నిర్ణీత పరిమితిలో దొరికిన బంగారు ఆభరణాలను ప్రభుత్వం జప్తు చేయదు. కానీ నిర్ణీత పరిమితికి మించి బంగారం ఉంటే, మీరు రసీదును చూపించాలి. బంగారాన్ని ఇంట్లో ఉంచుకోవడానికి పన్ను (పన్ను బంగారం ఆభరణాల హెూల్డింగ్స్) లేదు, కానీ మీరు బంగారాన్ని విక్రయిస్తే దానిపై పన్ను చెల్లించాలి. మీరు 3 సంవత్సరాల పాటు ఉంచిన తర్వాత బంగారాన్ని విక్రయిస్తే, దాని నుండి వచ్చే లాభంపై 20 శాతం చొప్పున లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ పన్ను విధించబడుతుంది. మీరు 3 సంవత్సరాలలోపు సావరిన్ గోల్డ్ బాండ్‌ని విక్రయిస్తే, దాని నుండి వచ్చే లాభం మీ ఆదాయానికి జోడిస్తారు. అలాగే మీ పన్ను స్లాబ్ ప్రకారం దానిపై పన్ను విధిస్తారు. సావరిన్ గోల్డ్ బాండ్‌ని 3 సంవత్సరాల తర్వాత విక్రయించినట్లయితే, లాభంపై 20 శాతం ఇండెక్సేషన్, 10 శాతం ఇండెక్సేషన్ లేకుండా పన్ను విధిస్తారు. కానీ మీరు మెచ్యూరిటీ వరకు గోల్డ్ బాండ్‌ని ఉంచుకుంటే, లాభంపై పన్ను ఉండదు.

## ఎస్‌యూవీ కార్లలో మొదటి ఎంపిక ఇదే..




దేశంలోని కాంపాక్ట్ ాఖుఎ సెగ్మెంట్ కస్టమర్ల ఇళ్లలో వేగంగా తన స్థానాన్ని సంపాదించుకుంది. ప్రస్తుతం మార్కెట్‌లో ఆప్షన్‌ల కొరత లేదు. తమ అవసరాన్ని బట్టి మోడల్‌ను కొనుగోలు చేయవచ్చు. అమ్మకాల పరంగా కూడా సబ్-కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలో ఇప్పటికే ఉన్న వాహనాలు బాగా అమ్ముడవుతున్నాయి. గత నెల (జనవరి) 4 మీటర్ల కంటే తక్కువ పొడవు గల కార్ల విక్రయ నివేదిక వచ్చింది. గత నెలలో టాటా పంచ్ 16,231 యూనిట్లను విక్రయించగా, మారుతి బ్రెజ్జా 14,747 యూనిట్లను విక్రయించింది. ఈసారి కూడా టాటా పంచ్ విక్రయాల పరంగా మారుతి సుజుకి బ్రెజాను వెనుకకు నెట్టింది. పంచ్ ఫీచర్లను తెలుసుకుందాం. పనితీరు కోసం టాటా పంచ్ 1.2 లీటర్ 3 సిలిండర్ పెట్రోల్ ఇంజన్‌ను కలిగి ఉంది. ఇది 72.5ూా శక్తిని, 103 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజన్ 5 స్పీడ్ గేర్‌బాక్స్‌తో అమర్చబడి ఉంటుంది. ఈ ఇంజన్ శక్తివంతమైనది. మెరుగైన మైలేజీని కూడా అందిస్తుంది. బ్రేకింగ్ పరంగా కారు బాగుంది. ఇందులో అమర్చబడిన ఈ ఇంజన్ అన్ని రకాల వాతావరణంలో బాగా పని చేస్తుంది. ఇందులో మీరు మంచి శక్తిని పొందుతారు. మీరు డైలీ పంచ్‌ని ఉపయోగిస్తే మీరు మంచి మైలేజీతో పాటు పవర్, సులభమైన రైడ్‌ను అనుభవించవచ్చు. కానీ మీరు ఈ కారును కొనుగోలు చేయడానికి వెళ్ళినప్పుడు ఖచ్చితంగా టెస్ట్ డ్రైవ్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఫీచర్ల గురించి మాట్లాడుకుంటే.. పంచ్ రోజువారీ ఉపయోగంలో ఉపయోగపడే అన్ని ముఖ్యమైన లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ కారులో మీరు ఫ్రంట్ 2 ఎయిర్‌బ్యాగ్‌లు, 15 అంగుళాల టైర్లు, ఇంజిన్ స్టార్ట్ స్టాప్, 90 డిగ్రీల ఓపెనింగ్ డోర్లు, సెంట్రల్ లాకింగ్ (కీతో పాటు), వెనుక పార్కింగ్ సెన్సార్, ాాదీూంజుదీణ, ఫ్రంట్ పవర్ విండో, టిల్ట్ స్టీరింగ్ వంటి ఫీచర్లను చూడవచ్చు. టాటా పంచ్ భారతదేశంలో ఎక్కువగా విక్రయించబడటానికి ఇదే కారణం. ఈ కారులో 5 మంది కూర్చునే స్థలం ఉంది. చిన్న కుటుంబాలకు ఇది మంచి ఎంపిక. పంచ్ ధర రూ.6.13 లక్షల నుంచి ప్రారంభమవుతుంది.

## గెలాక్సీ ఎఫ్06 5జి విడుదల

సామ్‌సంగ్ భారతదేశంలో అత్యంత సరసమైన 5జి స్మార్ట్‌ఫోన్ అయిన గెలాక్సీ ఎఫ్06 5జి ని ఈరోజు విడుదల చేసినట్లు వెల్లడించింది. అధిక-పనితీరు మరియు శైలి యొక్క పరిపూర్ణ మిశ్రమంతో 5జి విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి గెలాక్సీ ఎఫ్06 5జి సిద్ధంగా ఉంది. గెలాక్సీ ఎఫ్06 5జి సరసమైన ధరకు పూర్తి 5జి అనుభవాన్ని అందిస్తుంది, 5జి సాంకేతికతను ఎక్కువ మంది వినియోగదారులకు అందుబాటులోకి తెస్తుంది. మరియు దేశవ్యాప్తంగా దాని విస్తృత స్వీకరణను వేగవంతం చేస్తుంది. గెలాక్సీ ఎఫ్06 5జి దేశంలో టెలికాం ఆపరేటర్లలో 12 5+ బ్యాండ్‌లకు మద్దతు ఇస్తుంది. తదుపరి తరం కనెక్టివిటీని అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి రూపొందించబడిన మా అత్యంత సరసమైన 5జి స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేయటం పట్ల మేము చాలా సంతోషంగా వున్నాము. డిజిటల్ అంతరాన్ని పూరించటం మరియు సమగ్ర 5జి అనుభవంతో లక్షలాది మంది వినియోగదారులకు సాధికారత అందించటం, అత్యుత్తమ పనితీరు మరియు సరికొత్త స్టైలిష్ డిజైన్‌తో లక్షలాది మంది వినియోగదారులను శక్తివంతం చేయడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. గెలాక్సీ ఎఫ్06 5జి ను కేవలం రూ. 9499 ప్రారంభ ధరకు విడుదల చేసాము. గెలాక్సీ ఎఫ్06 5జి తో, మేము కేవలం స్మార్ట్‌ఫోన్‌ను మాత్రమే విడుదల చేయటం కాకుండా, ప్రతి భారతీయుడికి కొత్త అవకాశాలను కూడా అందిస్తున్నాము అని సామ్‌సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ జనరల్ మేనేజర్ అక్షయ్ ఎస్ రావు అన్నారు. టెలికాం ఆపరేటర్లు అందరి వద్ద 12 5జి బ్యాండ్‌లకు మద్దతు ఇచ్చే గెలాక్సీ ఎఫ్06 5జి సాటిలేని కనెక్టివిటీని అందించడానికి నిర్మించబడింది. ఇది వేగవంతమైన డౌన్‌లోడ్ మరియు అప్‌లోడ్ వేగాన్ని అందించడానికి క్యారియర్ అగ్రిగేషన్‌తో వస్తుంది. గెలాక్సీ ఎఫ్06 5జి మృదువైన ప్రత్యక్ష ప్రసార మరియు వీడియో కాలింగ్ అనుభవాన్ని అందించడానికి కూడా విడుదల చేయబడింది. గెలాక్సీ ఎఫ్06 5జి 'రిపుల్ గ్లో' ఫినిష్ ను కలిగి ఉంది, ఇది ప్రతి కదలికతో చక్కదనం మరియు అధునాతనతను వెలిగిస్తుంది.




## మార్కెట్‌లో ఈవీ స్కూటర్ల హవా.. స్టోరేజ్ విషయంలో ది బెస్ట్ స్కూటర్స్ ఇవే..!

భారతీయ ద్విచక్ర వాహన మార్కెట్‌ను మోటర్ సైకిల్స్ విభాగంలో ఐసీఈ మోటార్ సైకిల్స్ శాసిస్తుంటే స్కూటర్ల విభాగాన్ని మాత్రం రెండేళ్ల నుంచి ఎలక్ట్రిక్ వాహనాలు శాసిస్తున్నాయి. ముఖ్యంగా యుటిలిటీ, విస్తృత శ్రేణి మోడల్స్‌పై పెరుగుతున్న ఆసక్తి నేపథ్యంలో ఈవీ స్కూటర్ల కొనుగోలును ఇష్టపడుతున్నారు. అయితే స్కూటర్ల వినియోగం విషయానికి వస్తే నిల్వ సామర్థ్యం వినియోగదారులు పరిశీలిస్తున్నారు. ప్రయాణ ప్రయోజనాల కోసం ఎలక్ట్రిక్ స్కూటర్‌లు అనువుగా ఉన్నా కుటుంబంతో బయటకు వెళ్లినప్పుడు వారి లగేజీ మెయిన్‌టెయిన్ చేయడానికి అండర్ సీట్ స్టోరేజీను కొనుగోలుదారులు చూస్తున్నారు. షాపింగ్ బ్యాగులు, ఇతర చిన్న బ్యాగులు, మొబైల్ ఫోన్ ఛార్జర్, ల్యాప్‌టాప్ మొదలైన వాటిని తీసుకెళ్లగల సామర్థ్యం ఉన్న స్కూటర్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా హెల్మెట్ సరిపోయేంత స్థలం ఉన్న స్కూటర్ల కోసం కొనుగోలుదారులు వెతుకుతున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్లో 30 లీటర్ల కంటే ఎక్కువ నిల్వ సామర్థ్యాన్ని అందించే ఎలక్ట్రిక్ స్కూటర్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఏథర్ 450 సిరీస్ ఎలక్ట్రిక్ స్కూటర్లతో విజయం సాధించిన తర్వాత ఏథర్ కంపెనీ రిజ్టాను ఫ్యామిలీ స్కూటర్ పేరుతో రిచయం చేసింది. ఈ ఫ్యామిలీ స్కూటర్ గురించి చెప్పుకుంటే ప్రాక్టికాలిటీ, యుటిలిటీ అంశాలు కొనుగోలు నిర్ణయాలలో కీలక పాత్ర పోషిస్తాయి. ఏథర్ రిజ్టా 56 లీటర్ల భారీ నిల్వ సామర్థ్యాన్ని అందిస్తోంది. ఇందులో 34 లీటర్ల అండర్-సీట్ స్టోరేజ్ ఉంటుంది, అయితే పెద్ద ఫ్రంట్ ఆప్రాన్ కూడా 22 లీటర్ల నిల్వను అందిస్తుంది. ఆథర్ రిజ్టా ధర రూ.1.10 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఓలా ఎస్1 ప్రో ప్లస్ జెన్ 3 ఎలక్ట్రిక్ స్కూటర్ కొన్ని రోజుల క్రితం భారతదేశంలో లాంచ్ చేశారు. ఈ స్కూటర్ మెరుగైన పనితీరు, భద్రతా లక్షణాలతో ఆకట్టుకుంటుంది. ఓలా ఎస్1 ప్రో ప్లస్ 34 లీటర్ల అండర్ సీట్ స్టోరేజ్ సామర్థ్యాన్ని అందిస్తుంది. అలాగే ఈ ఎలక్ట్రిక్ వాహనం ముందు భాగంలో క్యూబీ హెరిల్స్‌తో రావడం వల్ల ఫోకస్డ్ స్టోరేజ్ ఎంపికగా వస్తుంది. ఓలా ఎస్1 ప్రో ప్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.1.55 లక్షలు (ఎక్స్-షోరూమ్ ) గా ఉంది.




## పసిడి అమ్మకాలు ధమాల్!

పసిడి ధర ఇటు కొనుగోలుదారులు, వ్యాపారులకు దడ పుట్టిస్తోంది. పెరిగిన ధర చూసి పిల్లల పెళ్లిళ్ల కోసం పసిడి కొనాలనుకునే కొనుగోలుదారులు బెంబేలెత్తిపోతున్నారు. పెళ్లిళ్ల సీజన్ కావటంతో అమ్మకాలు బాగుంటాయని ఆశించిన వ్యాపారులకు ప్రస్తుత ధర చుక్కలు చూపిస్తోంది. గత ఏడాది పెళ్లిళ్ల సీజన్‌తో పోలిస్తే నగల అమ్మకాలు ప్రస్తుతం 70 నుంచి 80 శాతం పడిపోయాయని వ్యాపారులు చెబుతున్నారు. 'పెళ్లిళ్ల కోసం బంగారం కొనాలని చాలామంది భావించారు. అయితే పెరిగిన ధరలు చూసి వాళ్లు తమ నిర్ణయాలను వాయిదా వేసుకుంటున్నారు. ధర ఎప్పుడు తగ్గుతుంది? బంగారం కొనేందుకు ఏది సరైన సమయం అని అదే పనిగా ఫోన్ చేసి అడుగుతున్నారు' అని ఒక నగల వ్యాపారి చెప్పారు. వివాహాల సీజన్ అయినప్పటికీ ధరలు అందుబాటులో లేకపోవటంతో దేశవ్యాప్తంగా పసిడి విక్రయాలు గణనీయంగా పడిపోయాయని భారత బులియన్, జువెలర్స్ అసోసియేషన్ కార్యదర్శి సురేంద్ర మెహతా తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే కెనడా, మెక్సికో, ఈయూ వంటి మిత్ర దేశాలతో పాటు చైనా దిగుమతులపైనా సుంకాలు పెంచేశారు. రేపో మాపో కొన్ని దేశాల దిగుమతులపై ప్రతీకార సుంకాలు తప్పవని హెచ్చరించారు. దీంతో పెట్టుబడులకు ఢోకా లేని పసిడి ధర చుక్కలంటుతోంది. మరోవైపు దేశీయంగా రూపాయి పతనం కూడా పసిడి ధరలు పెరగటానికి ప్రధాన కారణంగా ఉంది. మన దేశ పసిడి అవసరాల్లో 95 శాతానికిపైగా దిగుమతులే దిక్కు. ఇందుకు డాలర్లలో చెల్లించాలి. అయితే డాలర్‌తో రూపాయి మారకం రేటు రోజురోజుకీ క్షీణిస్తోంది. ఈ పతనాన్ని అడ్డుకునేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గత నాలుగు నెలల్లో దాదాపు 9,000 కోట్ల డాలర్లు ఖర్చు చేసింది. అయినప్పటికీ డాలర్‌తో రూపాయి పతనం ఆగలేదు. పరిస్థితి ఇలానే కొనసాగితే మార్చి నెలాఖరుకు డాలర్‌తో రూపాయి మారకం రేటు రూ.90కు దిగజారే ప్రమాదం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. దేశీయ మార్కెట్లో పసిడి పరుగుకు ఇది కూడా ఒక ప్రధాన కారణం. ఢిల్లీ మార్కెట్లో గురువారం 10 గ్రాముల మేలిమి (24 క్యారట్స్) బంగారం ధర రూ.140 పెరిగి రూ.88,100కు చేరింది. ఒక దశలో రూ.88,600ను తాకింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లోనూ ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం గురువారం ఒక దశలో 2,944.60 డాలర్లకు (సుమారు రూ.2,55,944) చేరింది. దేశీయంగా బంగా రం ధర ఈ ఏడాది ఇప్పటికే 10 శాతానికి పైగా ధర పెరిగింది. 2024లో పసిడి ధర 21 శాతానికి పైగా పెరిగిన సంగతి తెలిసిందే.




## హెూండా-నిస్సాన్ విలీన ప్రతిపాదన రద్దు

జపాన్‌కు చెందిన వాహన తయారీ సంస్థలు హెూండా, నిస్సాన్, మిత్సుబిషి తమ వ్యాపారాల విలీన ప్రతిపాదనను ఉపసంహరించుకున్నాయి. విలీనం దిశగా జరుగుతున్న చర్చలకు ముగింపు పలికినట్లు గురువారం కంపెనీలు ప్రకటించాయి. తొలుత వ్యాపారాల ఏకీకరణ ద్వారా జాయింట్ హెూల్డింగ్ కంపెనీ ఏర్పాటు ప్రతిపాదన నుంచి నిస్సాన్‌ను హెూండా అనుబంధ విభాగంగా మార్చే దిశగా చర్చలు మొదలైనట్లు నిస్సాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ మకోటో ఉచిడా తెలిపారు. "ప్రపంచ వాహన మార్కెట్లో పెరిగిన పోటీని తట్టుకునేందుకు మూ డు కంపెనీలు ఏకమవ్వాలని భావించాం. కానీ, ప్రస్తుత చర్చలు సాగుతున్న తీరు నిస్సాన్ సత్తాను పూర్తి స్థాయిలో రాబట్టలేదు. అందుకే నిస్సాన్‌ను అనుబంధ విభాగంగా మార్చే ప్రతిపాదనకు ఒప్పుకోలేదని" ఆయన పేర్కొన్నారు. ఇక వ్యాపార పునరుద్ధరణపై దృష్టి పెట్టనున్నట్లు ఆయన చెప్పారు. అయితే, వ్యాపారాల ఏకీకరణను త్వరితగతిన పూర్తి చేసేందుకు షేర్ల మార్పిడిని తాము సూచించినట్లు విడిగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హెూండా చీఫ్ ఎగ్జిక్యూటివ్ తొషిరో మిబే అన్నారు.



# ఐపీఎల్ మ్యాచ్‌లను ఇకపై ఉచితంగా చూడలేరు




భారతదేశంలో స్ట్రీమింగ్ పరిశ్రమను మార్చడానికి ఒక పెద్ద అడుగు పడింది. డిస్నీ- జియో విలీనం తర్వాత కొత్త ప్లాట్‌ఫారమ్ ప్రారంభించబడుతోంది. దీనికి జీఱశీనశ్రీఝతీ అని పేరు పెట్టవచ్చు. ఈ ప్లాట్‌ఫారమ్‌లో వీక్షకులు డిస్నీం హాట్‌స్టార్, జియో సినిమా కంటెంట్‌ను పూర్తిగా ఆనందిస్తారు. అంటే డబ్ల్యూపీఎల్, ఐపీఎల్ నుండి 'గేమ్ ఆఫ్ థ్రోన్స్', 'ది లాస్ట్ ఆఫ్ అస్', మార్వెల్ సినిమాల వరకు అన్నీ ఒకే చోట కనిపిస్తాయి. డిస్నీ స్టార్ తన (ట్విట్టర్) ఖాతాలో టీజర్ వీడియోను పంచుకున్నారు. అందులో "ది బిగినింగ్ ఆఫ్ ఎ న్యూ ఎరా" అని రాసుకొచ్చారు. ఈ దశ భారతీయ స్ట్రీమింగ్ మార్కెట్‌లో పెద్ద మార్పును తీసుకురాగలదు. నెట్‌ఫ్లిక్స్-ప్రైమ్ వీడియో వంటి పెద్ద కంపెనీలకు గట్టి పోటీని ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఈ క్లిప్‌లో స్టార్ ఎమోజీని ఉపయోగించారు. ఇది డిస్నీ-జియో కలిసి కొత్త సూపర్ ప్లాట్‌ఫారమ్‌ను తీసుకురాబోతున్నట్లు స్పష్టం చేస్తుంది. నివేదికల ప్రకారం జీఱశీజఱఅవఝ.. జీఱశీనశ్రీఝతీ ప్లాట్‌ఫామ్‌పై దృష్టి సారించినందున కొత్త చందాదారులను జోడించడం ఆపివేయవచ్చని తెలుస్తోంది.రిలయన్స్-డిస్నీ జాయింట్ వెంచర్ ఇకపై ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌ల కోసం పూర్తిగా ఉచిత స్ట్రీమింగ్‌ను అందించదు. హైబ్రిడ్ మోడల్‌ను అవలంబిస్తుంది. ఇక్కడ కంటెంట్ వినియోగ పరిమితులను చేరుకున్న తర్వాత సభ్యత్వాలు ప్రారంభమవుతాయని మూడు వర్గాలు గురువారం రాయిటర్స్‌తో తెలిపాయి. రూ. 149 నుండి ప్రారంభమయ్యే ప్లాన్‌లతో కొత్త రీబ్రాండెడ్ స్ట్రీమింగ్ యాప్‌ను కూడా లాంచ్ చేస్తుందని మొదటి సోర్స్ తెలిపింది. భారతీయ బిలియనీర్ ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్, వాల్ట్ డిస్నీ గత సంవత్సరం వి8.5 బిలియన్ల విలీనంలో తమ ఇండియా మీడియా ఆస్తులను కలిపిన తర్వాత ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ స్ట్రీమింగ్ నిబంధనలను మార్చాలనే నిర్ణయానికి వచ్చింది.

## ఐపీఎల్ అభిమానులకు గుడ్ న్యూస్..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ అంటే ఐపీఎల్ మార్చి 22వ తేదీ శనివారం నుంచి ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో జరగనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుత ఛాంపియన్‌గా ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఇక్కడ టోర్నీలో మొదటి మ్యాచ్ ఆడేందుకు పూర్తి హక్కు ఉంది. కోల్‌కతా ఖఖ= సొంత నగరం, దాని హోమ్ గ్రౌండ్ కూడా కోల్‌కతా కావడమే విశేషం. ఖఖ=.. ×ూా 2025 ప్రారంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అంటే =జదీతో తలపడనుంది. ఐపీఎల్ 2025లో =జదీ కెప్టెన్‌గా రజత్ పాటిదార్ వ్యవహరిస్తారు. గతేడాది రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా తమ సొంతగడ్డపై తొలి మ్యాచ్ ఆడనుంది. మార్చి 23, ఆదివారం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఇది మధ్యాహ్నం జరగనుంది. ఐపీఎల్ షెడ్యూల్‌పై గత కొన్ని రోజులుగా ఊహాగానాలు జరుగుతున్నప్పటికీ బీసీసీఐ మాత్రం అధికారికంగా షెడ్యూల్‌ను ప్రకటించలేదు. అయితే, అనధికారికంగా బోర్డు కీలక మ్యాచ్‌ల తేదీలను జట్లతో పంచుకున్నట్లు తెలిసింది. మూలాల ప్రకారం.. ఫైనల్ మ్యాచ్‌కు మళ్లీ దాని పాత సంప్రదాయాన్ని అనుసరిస్తుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ నగరంలో జరగనుంది. జతీఅఙఎబఓఓ దీనిని నివేదించింది. ఇటువంటి పరిస్థితిలో ×ూా 2025 ఫైనల్ మే 25 ఆదివారం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో జరగనుంది. ఇదే సమయంలో ముంబైలో జనవరి 12న జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశం (ఎస్‌జీఎం) అనంతరం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా మార్చి 23 నుంచి ఐపీఎల్ ప్రారంభమవుతుందని సూచించగా, బీసీసీఐ తేదీలను స్వల్పంగా సవరించినట్లు తెలిసింది. మూలాల ప్రకారం.. శనివారం నుండి సీజన్‌ను ప్రారంభించడం బ్రాడ్‌కాస్టర్ల డిమాండ్. దీనికి బోర్డు కట్టుబడి ఉంది. ఒకటి రెండు రోజుల్లో పూర్తి షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. అహ్మదాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు, లక్నో, ముల్లన్‌పూర్, ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్, జైపూర్, గౌహతి, ధర్మశాలలో కూడా ఈ ఏడాది ఐపీఎల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. రాజస్థాన్ రాయల్స్ ఈశాన్య నగరాన్ని తమ రెండవ హోమ్ గ్రౌండ్‌గా ఎంచుకున్నందున గౌహతి ×ూా మ్యాప్‌లో నేరుగా ఉంటుంది. రాజస్థాన్ జట్టు మార్చి 26, 30 తేదీల్లో గౌహతిలో ఆడనుంది. రెండు మ్యాచ్‌ల్లో కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్‌తో రాయల్స్ తలపడాల్సి ఉంది. గత ఏడాది మాదిరిగానే పంజాబ్ కింగ్స్‌కి చెందిన కొన్ని హోమ్ మ్యాచ్‌లకు ధర్మశాల ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సీజన్‌లో ధర్మశాలకు మూడు మ్యాచ్‌లు రావచ్చు. క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ హైదరాబాద్‌లో జరుగుతాయి. క్వాలిఫయర్ 2, ఫైనల్ కోల్‌కతాలో జరుగుతాయి.

## ఉసేన్ బోల్ట్ రికార్డును బ్రేక్ చేసిన కుర్రాడు ఎవరు?




డివైన్ ఇహెమ్ బ్రిటన్ నివాసి. అతను 15 ఏళ్ల వయస్సులోనే నిరంతరం రికార్డులను సృష్టిస్తున్నాడు. బద్దలు కొడుతున్నాడు. డివైన్ ఇహెమ్ తన 15 ఏళ్ల వయస్సులో 100 మీటర్ల స్ప్రింట్‌లో రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. జమైకాకు చెందిన ఉసేన్ బోల్ట్ ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన రన్నర్‌గా గుర్తింపు పొందాడు. ఎన్నో రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఉసేన్ 8 సార్లు ఒలింపిక్ పతకాన్ని సాధించాడు. ఇప్పుడు ఉసేన్ బోల్ట్‌ను అధిగమించి ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వ్యక్తిగా నిలిచేందుకు ప్రయత్నిస్తున్న ఓ యువకుడి గురించి చర్చ జరుగుతోంది. కేవలం 15 ఏళ్లకే ఈ అబ్బాయికి మెరుపు అనే పేరు పెట్టారు. అయితే ఆ బాలుడి టాలెంట్ వల్లే అతనికి ఈ పేరు వచ్చింది. డివైన్ ఇహెమ్ బ్రిటన్ నివాసి. అతను 15 ఏళ్ల వయస్సులోనే నిరంతరం రికార్డులను సృష్టిస్తున్నాడు. బద్దలు కొడుతున్నాడు. డివైన్ ఇహెమ్ తన 15 ఏళ్ల వయస్సులో 100 మీటర్ల స్ప్రింట్‌లో రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. ఇహెమ్ ప్రపంచ రికార్డు హోల్డర్ ఉసేన్ బోల్ట్, ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్ నోహ్ లీల్స్ (అదే వయస్సు) కంటే వేగవంతమైన సమయాన్ని నమోదు చేశాడు. గత ఆగస్టులో 14 ఏళ్ల వయసులో డివైన్ ఇహెమ్ 100 మీటర్ల రేసును 10.30 సెకన్లలో పూర్తి చేసి జూనియర్ అథ్లెటిక్స్‌లో రికార్డు సృష్టించాడు. అదే వయసులో అథ్లెటిక్స్ దిగ్గజం బోల్ట్ రికార్డు 10.57 సెకన్లు అని చాలామందికి తెలియకపోవచ్చు. ఇహెమ్ తన కెరీర్‌లో తన తల్లి న్కిరుకాకు ఎక్కువ క్రెడిట్‌ని ఇచ్చాడు. చరిత్రలో అత్యంత వేగవంతమైన 15 ఏళ్ల బాలుడిగా రికార్డు సృష్టించినప్పుడు తాను నైజీరియాలో ఉన్నానని పేర్కొన్నారు. లాస్ ఏంజిల్స్‌లో జరిగే 2028 ఒలింపిక్ క్రీడలలో డివైన్ ఇహెమ్ తనకు అవకాశం వస్తుందని నమ్ముతున్నాడు. జమైకా రన్నర్ ఉసేన్ బోల్ట్ స్పీడ్ చూసి ప్రపంచం అవాక్కైంది. చిరుత వేగంతో పరుగెత్తిన ఉసేన్ బోల్ట్ తన కెరీర్‌లో ఎన్నో రికార్డులు సృష్టించాడు. 100 మీటర్ల రేసును రికార్డు సమయంలో పూర్తి చేసి రికార్డు సృష్టించాడు. 15 ఏళ్ల క్రితం 2009 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బోల్ట్ ఈ రికార్డు సృష్టించాడు. 100 మీటర్ల రేసును 9.58 సెకన్లలో పూర్తి చేయడం ద్వారా బోల్ట్ ఈ రికార్డును నెలకొల్పాడు. ఇప్పుడు చాలా మంది యువ అథ్లెట్లు అతని వేగాన్ని గుర్తు చేస్తున్నారు. నైజీరియాలో జన్మించిన 15 ఏళ్ల బ్రిటిష్ అథ్లెట్ డివైన్ ఇహెమ్ తన వేగంతో రికార్డు సృష్టించాడు. ఈ క్రీడాకారుడు గతేడాది జరిగిన లీ వ్యాలీ అథ్లెటిక్స్ సెంటర్‌లో 100 మీటర్ల రేసును కేవలం 10.30 సెకన్లలో పూర్తి చేశాడు. దీంతో 14 ఏళ్ల వయసులో ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు.



## ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా బిగ్ షాక్..

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుండి ప్రారంభమవుతుంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తన తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 15న భారత జట్టు దుబాయ్ వెళ్లనుంది. ఇదే సమయంలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఫిబ్రవరి 15న దుబాయ్‌కి వెళ్లే భారత క్రికెట్ ఆటగాళ్లతో వారి కుటుంబాలు వెళ్లలేవని ఒక నివేదిక బయటకు వచ్చింది. ఈ టోర్నీతో తొలిసారిగా బీసీసీఐ కొత్త ట్రావెలింగ్ విధానాన్ని అమలు చేస్తోంది. భారత జట్టు ఫిబ్రవరి 20న దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో తన ప్రచారాన్ని ప్రారంభించనుంది. దీని తర్వాత భారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ (ఫిబ్రవరి 23), న్యూజిలాండ్ (మార్చి 2)తో తలపడనుంది. రోహిత్ శర్మ నేతృత్వంలోని జట్టు తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. టోర్నమెంట్‌లోని మిగిలిన మ్యాచ్‌లు ఫిబ్రవరి 19 నుండి పాకిస్తాన్‌లోని మూడు వేదికలలో జరుగుతాయి.పర్యటన వ్యవధి మూడు వారాల కంటే ఎక్కువ కాబట్టి మార్చి 9న జరిగే ఫైనల్‌ను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ ఆటగాళ్లతో పాటు కుటుంబాలను బీసీసీఐ అనుమతించదు. కొత్త రూల్ ప్రకారం.. 45 రోజులు లేదా అంతకంటే ఎక్కువ టూర్‌ల సమయంలో కుటుంబాలు ఆటగాళ్లతో గరిష్టంగా రెండు వారాల పాటు ఉండవచ్చు. ఒక సీనియర్ బిసిసిఐ మూలాధారం అజ్ఞాత పరిస్థితిపై పిటిఐతో మాట్లాడుతూ.. ఏదైనా మారితే అది వేరే విషయం. కానీ ప్రస్తుతానికి ఆటగాళ్లు ఈ పర్యటనలో వారి భార్యలు లేదా భాగస్వాములతో వచ్చే అవకాశం లేదు. ఒక సీనియర్ ఆటగాడు దీని గురించి విచారించగా, ఇదే విధాన నిర్ణయాన్ని అనుసరిస్తామని బీసీసీఐ చెప్పినట్లు తెలుస్తోంది. అతను ఇంకా మాట్లాడుతూ..ఈ పర్యటన ఒక నెల కన్నా తక్కువ సమయం కాబట్టి ఆటగాళ్లతో వారి కుటుంబాలకు ప్రయాణించే అవకాశంలేదు. బీసీసీఐ ఈ నియమం తర్వాత కూడా ఎవరైనా ఆటగాడు తన కుటుంబాన్ని తీసుకుని వస్తే ఆ ఆటగాడే ఆ ఖర్చు భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశాడు.

## రాజస్థాన్ రాయల్స్‌కు కొత్త కోచ్..

బహుతులే గతంలో కూడా 2018 నుండి 2021 వరకు రాజస్థాన్ రాయల్స్ కోచింగ్ యూనిట్‌లో భాగంగా ఉన్నారు. కానీ రాజస్థాన్ నుండి విడిపోయిన తర్వాత అతను నేషనల్ క్రికెట్ అకాడమీలో పనిచేస్తున్నాడు. ఐపీఎల్ 2025కి ముందు రాజస్థాన్ రాయల్స్‌కు కొత్త స్పిన్ బౌలింగ్ కోచ్‌ను ప్రకటించారు. భారత మాజీ ఆటగాడు సాయిరాజ్ బహుతులేకు రాజస్థాన్ రాయల్స్ ఈ బాధ్యతలు అప్పగించింది. అతను రాహుల్ ద్రవిడ్, కుమార సంగక్కరతో కలిసి పని చేస్తాడు. ×ూా2025కి ముందు రాజస్థాన్ రాయల్స్ తమ కోచింగ్ యూనిట్‌లో పెద్ద మార్పు చేసింది. బహుతులే గతంలో కూడా 2018 నుండి 2021 వరకు రాజస్థాన్ రాయల్స్ కోచింగ్ యూనిట్‌లో భాగంగా ఉన్నారు. కానీ రాజస్థాన్ నుండి విడిపోయిన తర్వాత అతను నేషనల్ క్రికెట్ అకాడమీలో పనిచేస్తున్నాడు. అయితే ఇప్పుడు రాజస్థాన్ మరోసారి బహుతులేను తన జట్టులో చేర్చుకుంది. అతను స్పిన్ బౌలింగ్ కోచ్‌గా పని చేయబోతున్నాడు. రాజస్థాన్‌కు తిరిగి వచ్చిన తర్వాత సాయిరాజ్ బహుతులే చాలా సంతోషంగా ఉన్నాడు. రాజస్థాన్ రాయల్స్‌కు పునరాగమనం చేయడం గొప్ప గౌరవమని అన్నాడు. ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి రాజస్థాన్ అద్భుతంగా ఉంటుంది. హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్, మిగతా కోచింగ్ స్టాఫ్‌తో కలిసి మా బౌలింగ్ అటాక్‌ను బలోపేతం చేయడానికి, జట్టు విజయానికి దోహదపడేందుకు నేను చాలా ఎదురు చూస్తున్నాను. రాబోయే సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ కోసం మేము కలిసి గొప్ప విజయాలు సాధించాలని ఎదురుచూస్తున్నాము. ఇదే మా లక్ష్యం అని ఆయన ప్రకటించారు. సంజు శాంసన్, యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్, ధృవ్ జురెల్, షిమ్రాన్ హెట్మెయర్, సందీప్ శర్మ, జోఫ్రా ఆర్చర్ (రూ. 12.50 కోట్లు), మహేశ్ తీక్షణ, వనీందు హసరంగా, ఆకాష్ మధ్వల్, కుమార్ కార్తికేయ, నితీష్ రాణా, తుషార్ దేశ్‌పాండే, శుభమ్ దూబే, యుధ్వీర్ సింగ్, ఫజల్‌హక్ ఫరూఖీ, వైభవ్ సూర్యవంశీ, క్వేనా మఫాకా, కునాల్ రాథోడ్, అశోక్ శర్మ.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

## కాంట్రవర్సీలకు విశ్వక్ సమాధానం



ఏ బ్యాగ్రౌండ్ లేకుండా ఫిలిం ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి.. తనకంటూ ఒక ఫాలోయింగ్, మార్కెట్ సంపాదించుకున్నాడు యువ కథానాయకుడు విశ్వక్సేన్. ఇప్పటి యువతకు ప్రతిబింబంలా కనిపించే విశ్వక్.. చాలా అగ్రెసివ్‌గా ఉంటాడు. తన సినిమాలను అతను ప్రమోట్ చేసుకునే తీరు అందరి దృష్టినీ ఆకర్షిస్తుంది. ఏదో ఒక కామెంట్ చేయడం ద్వారా అందరి చూపూ తన వైపు తిప్పుకుంటాడు.కొన్నిసార్లు తన వ్యాఖ్యలు, చర్యలు వివాదాస్పదం అవుతుంటాయి. అవి పబ్లిసిటీకి ఉపయోగపడుతుంటాయి కూడా. ఐతే విశ్వక్ కావాలనే కాంట్రవర్సీలు క్రియేట్ చేస్తాడనే అనుమానాలు కూడా జనాల్లో ఉన్నాయి. 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సహా కొన్ని చిత్రాల విడుదలకు ముందు రాజుకున్న వివాదాల వల్ల ఆయా చిత్రాలకు మంచి పబ్లిసిటీ వచ్చిందన్న అభిప్రాయం ఉంది.తాజాగా 'లైలా' సినిమా రిలీజ్ ముంగిట ఆ సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లో పృథ్వీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపడం.. దీని మీద సోషల్ మీడియాలో పెద్ద చర్చ జరగడం.. బాయ్‌కాట్ లైలా హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ కావడం.. దీనిపై టీం ప్రెస్ మీట్ పెట్టడం.. ఇదంతా తెలిసిన విషయమే. మీ ప్రతి సినిమా ముంగిట ఈ వివాదాలేంటి, పబ్లిసిటీ కోసం ఇలాంటివి మీరే చేస్తున్నారా అని విశ్వక్‌ను అడిగితే.. "కాంట్రవర్సీలను ఎవరూ కోరి తెచ్చుకోరు. నాకైతే ఇవి వద్దు అనే అనిపిస్తుంది. నా చివరి మూడు సినిమాల విషయంలో వివాదాలేమీ లేవు. 'లైలా' ఈవెంట్లో వేరే నటుడు మాట్లాడిన మాటల మీద వివాదం చెలరేగింది. నేను మూడు నెలలకో సినిమా చేస్తున్నా. ఏదో ఒక సినిమా విషయంలో ఏదైనా జరిగినా సరే ప్రతిసారీ కాంట్రవర్సీ వస్తున్నట్లు అనిపిస్తుంది. రోడ్డు మీద ఎక్కువ తిరిగితేనే కదా ప్రమాదాలు జరుగుతాయి. అలాగే నేను ఎక్కువ సినిమాలు చేయడం వల్ల ఇలా జరుగుతోందేమో. సినిమా వేడుకల్లో ఆర్టిస్టులు, టెక్నీషియన్లు సినిమాల గురించి మాత్రమే మాట్లాడాలని నిబంధన వస్తే సంతోషమే. అది పెద్దవాళ్లు తీసుకోవాల్సిన నిర్ణయం" అని విశ్వక్ తెలిపాడు.

## ఐశ్వర్య రాజేష్‌ను వేధించిన 'ఎక్స్'

ట్రెడిషనల్ హీరోయిన్‌గా ముద్ర పడ్డ ఐశ్వర్యా రాజేష్ లాంటి హీరోయిన్ల గురించి ఎఫైర్ రూమర్లు రావడం అరుదు. ఐశ్వర్య ఫలానా వ్యక్తిలో ప్రేమలో ఉందని కానీ.. 35 ఏళ్ల వయసు వచ్చినా.. పదేళ్లకు పైగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నా.. తన వ్యక్తిగత జీవితం గురించి ఎప్పుడూ పెద్దగా వార్తలు వచ్చింది లేదు. ఐతే ఇప్పుడు ఐశ్వర్యనే స్వయంగా తన ఒకప్పటి రిలేషన్‌షిప్ గురించి మాట్లాడి ఆశ్చర్యపరిచింది. తన మాజీ పార్ట్‌నర్ తనను వేధించిన విషయాన్ని ఆమె వెల్లడించింది. కెరీర్ ఆరంభంలో తాను ఒక వ్యక్తితో ప్రేమలో పడ్డట్లు ఆమె తెలిపింది. కానీ ఆ బంధం ఎక్కువ కాలం నిలబడలేదంది. "లవ్ బ్రేకప్ అయినపుడు వచ్చే బాధ అంటే నాకు చాలా భయం. నేను చాలా ఎమోషనల్. ప్రేమించే సమయం కంటే ప్రేమ లోంచి బయటికి వచ్చేందుకు నేను ఎక్కువ సమయం తీసుకుంటాను. గతంలో నేను ఒక రిలేషన్‌షిప్‌లో ఉన్నాను. సినిమాల్లోకి అడుగు పెట్టిన కొత్తలో ఒక వ్యక్తిని ఇష్టపడ్డాను. అతడి నుంచి వేధింపులు ఎదుర్కొన్నా. అంతకంటే ముందు కూడా ఒకసారి అలాంటి ప్రేమను చూశా. రిలేషన్‌షిప్‌లో ఇలా ఎందుకు జరుగుతుంది అని భయపడ్డా. ప్రస్తుతానికి ప్రశాంతంగా ఉన్నా. నా గత అనుభవాల వల్ల నేను మళ్లీ ప్రేమలో పడాలంటే ఎంతో ఆలోచిస్తున్నా" అని ఐశ్వర్య చెప్పింది. 'రెండుజళ్ళ సీత', 'ఆనంద భైరవి' లాంటి చిత్రాల్లో నటించిన దివంగత తెలుగు నటుడు రాజేష్ తనయురాలే ఐశ్వర్య. ఆమె చిన్నతనంలోనే తండ్రి చనిపోయాడు. ఆ తర్వాత కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. సినీ నేపథ్యం ఉన్నా సరే.. యుక్త వయసులో ఆమె కొన్ని పార్ట్ టైం ఉద్యోగాలు చేసింది. ఆ తర్వాత అనుకోకుండా సినిమాల్లోకి వచ్చింది. 'కాకా ముట్టై' సహా కొన్ని చిత్రాల్లో అద్భుతంగా నటించడంతో తన పేరు మార్మోగింది. ఇప్పుడు తమిళంతో పాటు తెలుగులోనూ ఆమె వరుస అవకాశాలందుకుంటోంది. 'సంక్రాంతికి వస్తున్నాం' ఐశ్వర్య కెరీర్‌కు పెద్ద బ్రేక్ అనే చెప్పాలి.



# 'కన్నప్ప' కోసం అక్షయ్ రెండుసార్లు నో చెప్పినా..

ఈ వేసవిలో టాలీవుడ్ నుంచి రాబోతున్న ఏకైక భారీ చిత్రం.. కన్నప్ప. రాజా సాబ్, విశ్వంభర లాంటి పెద్ద సినిమాలు వేసవి బరి నుంచి తప్పుకున్నట్లు కనిపిస్తుండడంతో ప్రేక్షకుల దృష్టి 'కన్నప్ప' మీదికి మళ్లుతోంది. మామూలుగా మంచు విష్ణు సినిమా అంటే అంత హైప్ ఉండేది కాదు కానీ.. ఇందులో ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ లాంటి బిగ్ స్టార్స్ నటిస్తుండడం.. ఏకంగా వంద కోట్లకు పైగా బడ్జెట్లో సినిమా తెరకెక్కడం.. క్లాసిక్ మూవీ అయిన 'భక్త కన్నప్ప'కు మోడర్న్ అడాప్షన్ కావడంతో దీనిపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రం కోసం విష్ణు ఇంతమంది పెద్ద స్టార్లను ఒప్పించడం విశేషమే. ఐతే మిగతా వాళ్ల సంగతేమో కానీ.. అక్షయ్ కుమార్‌ను శివుడి పాత్రకు ఒప్పించడానికి మాత్రం విష్ణు చాలానే కష్టపడ్డాడట. ఒక ఇంటర్వ్యూలో విష్ణు మాట్లాడుతూ.. అక్షయ్ 'కన్నప్ప'లో శివుడి పాత్రను రెండుసార్లు తిరస్కరించినట్లు వెల్లడించాడు. కానీ మూడో ప్రయత్నంలో ఒక పెద్ద డైరెక్టర్ ద్వారా రాయబారం నడిపి.. తన పాత్ర గురించి బలంగా చెప్పి ఒప్పించినట్లు విష్ణు తెలిపాడు. ఆ డైరెక్టర్ ఎవరన్నది విష్ణు వెల్లడించలేదు. ఈ తరానికి శివుడి పాత్ర గొప్పదనం గురించి చూపించడానికి మీరే సరైన వారని చెప్పి అక్షయ్‌ని ఒప్పించినట్లు విష్ణు తెలిపాడు. నిజానికి అక్షయ్ ఓకే కావడానికి ముందు ఈ సినిమాలో శివుడి పాత్రను ప్రభాస్ చేస్తాడని ముందు వార్తలు వచ్చాయి. ఐతే ప్రభాస్‌కు కథ చెప్పినపుడు తనకోసం శివుడి పాత్రనే దృష్టిలో ఉంచుకున్నప్పటికీ అతడికి వేరే పాత్ర నచ్చి తాను ఎంచుకున్నాడని విష్ణు గతంలో చెప్పాడు. ఆ పాత్ర గురించి సస్పెన్స్ ఇటీవలే వీడింది. రుద్ర అనే శివుడి దూత పాత్రను ప్రభాస్ ఇందులో పోషించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 25న 'కన్నప్ప' ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే.



## ఎట్టకేలకు క్షమాపణలు

టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ తాజా చిత్రం లైలా పై కొనసాగుతున్న వివాదానికి ఎట్టకేలకు ఎండ్ కార్డ్ పడిందని చెప్పక తప్పదు. ఈ వివాదాన్ని రేపిన కమెడియన్ 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్ ఎట్టకేలకు క్షమాపణలు చెప్పాడు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఆయన ఓ వీడియో విడుదల చేశారు. తాను బేషరతుగా క్షమాపణలు చెబుతున్నానని చెప్పిన పృథ్వీ.. బాయ్ కాట్ లైలాకు స్వస్తి పలకాలని, వెల్ కమ్ లైలా అంటూ స్వాగతం పలకాలని కోరారు. సారీ చెబుతూ పృథ్వీ విడుదల చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇటీవలే లైలా సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ జరగగా.. ఆ వేదిక మీద మాట్లాడిన పృథ్వీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సినిమాలో తన పాత్ర గురించి వివరిస్తూ.. తన బామ్మర్లుల వద్ద 150 గొర్రెలు ఉంటాయని, చివరకు వాటిలో 11 మాత్రమే మిగులుతాయంటూ తనదైన హాస్యరస శైలిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై వైసీపీ శ్రేణులు తమ పార్టీకి మొన్నటి ఎన్నికల్లో వచ్చిన 11 సీట్లను హేళన చేస్తూనే పృథ్వీ ఈ వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వెంటనే పృథ్వీ క్షమాపణలు చెప్పాలని, అప్పటిదాకా లైలాను బాయికాట్ చేస్తామని శపథం చేశారు. ఈ క్రమంలో సినిమా హీరో విశ్వక్ సేన్ ఆ మరునాడే ప్రెస్ మీట్ పెట్టి మరీ క్షమాపణ చెప్పారు. అయినా కూడా వైసీపీ శ్రేణులు తగ్గకపోవడంతో చాలా మంది సలహాలతో శాంతించిన పృథ్వీ.. సారీ చెబుతూ వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో తనదైన చమత్కారాన్ని రంగరించిన పృథ్వీ.. గోదావరి జిల్లాలో పుట్టిన వాడిగా వెటకారం తనకు వెన్నతో పెట్టిన విద్య అని చెప్పాడు. అయినా కూడా ఎవరి మనోభావాలు అయినా దెబ్బ తిని ఉంటే క్షమించండి అంటూ ఆయన వేడుకున్నాడు. ఇకపై ఈ వివాదాలను వదిలేద్దామని.. సినిమా వేదికల మీద రాజకీయాలు మాట్లాడనని తెలిపారు.



## మూడో భారతీయుడుకి ద్వారాలు...




కమల్ హాసన్ కెరీర్ లోనే అత్యంత దారుణమైన డిజాస్టర్ గా మిగిలిన సినిమాల్లో భారతీయుడు 2 ఒకటి. ఎప్పుడో పాతికేళ్ల క్రితం వచ్చిన క్లాసిక్ బ్లాక్ బస్టర్ కి సీక్వెల్ తీయాలనే ఆలోచనతో దర్శకుడు శంకర్ రాసుకున్న అత్తెసరు కథా కథనాలు సూపర్ ఫ్లాప్ ని చేతికిచ్చాయి. అప్పటి నుంచి మూడో భాగం వస్తుందా రాదానే అనుమానాలు అభిమానుల్లో బలంగా ఉన్నాయి.గేమ్ ఛేంజర్ రిలీజ్ కాగానే దీని పనులు మొదలుపెడతానని శంకర్ పలు ఇంటర్వ్యూలలో చెప్పారు ఫ్యాన్స్ అయితే పెద్దగా నమ్మకం పెట్టుకోలేదు. తాజాగా ఇండియన్ 3ని బయటికి తీసుకొచ్చేందుకు లైకా నడుం బిగించిందని సమాచారం.అందులో భాగంగా సెకండ్ పార్ట్ ఆడియో లో మాత్రమే ఉండి సినిమాలో లేని పారా పాటను వీడియో రూపంలో ఇండియన్ 3 విజువల్స్ ని పొందుపరిచి విడుదల చేశారు. ఇది చూస్తే కొంత సానుకూల అభిప్రాయం కలగడం ఖాయం. అసలు కథంతా థర్డ్ పార్ట్ లోనే ఉంది.కేవలం బ్రాండ్ ని క్యాష్ చేసుకోవాలనే అత్యాశతో సాగదీయడంతో అక్కర్లేని రెండో భాగం జనాలను విసిగించింది. అయితే ఎంత కాదనుకున్నా ఇది కమల్ మూవీ కాబట్టి ప్రమోషన్లు చేస్తే జనాన్ని థియేటర్లకు రప్పించే ప్రయత్నం చేయొచ్చు. అందులోనూ స్వతంత్ర పోరాటానికి ముందు సేనాపతి అసలు ఫ్లాష్ బ్యాక్ మొత్తం ఇందులోనే ఉంది. దీనికన్నా ముందు మణిరత్నం తగ్ లైఫ్ విడుదలయ్యాకే ఇండియన్ 3 వదలాలనేది లైకా ఆలోచనగా చెన్నై టాక్. ఎలాగూ తగ్ లైఫ్ మీద పాజిటివ్ వైబ్స్ చాలా ఉన్నాయి. క్రేజ్ కూడా భారీ ఎత్తున నెలకొంది. అది కనక హిట్ అయితే తర్వాత కమల్ మూవీ ఏదైనా ఆటోమేటిక్ గా బజ్ వస్తుంది. అందుకే సారా పాటలో కొత్త సీన్ల తాలూకు క్లిప్పులు కనిపించేలా జాగ్రత్తలు తీసుకున్నారు. కాజల్ అగర్వాల్ పాత్ర ఇక్కడే కీలకం కానుంది. అయినా కమల్ లాంటి సీనియర్ స్టార్ కు ఇలాంటి పరిస్థితి రావడం విచిత్రమే. అన్నట్టు ఇండియన్ 3 నేరుగా ఓటిటిలో వస్తుందనే ప్రచారం వట్టిదేనట. థియేటర్ రిలీజ్ కే ప్లాన్ చేస్తున్నారు.

## ప్రభాస్ మూవీలో బాలీవుడ్ లెజెండ్



మాసీవ్ బ్లాక్‌బస్టర్స్ సలార్, కల్కి 2898 ఏడి తర్వాత రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడితో ఓ ఆసక్తికరమైన ప్రాజెక్ట్ చేస్తున్నారు. ప్రముఖ పాన్-ఇండియా స్టూడియో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం లార్జర్ దెన్ లైఫ్ ఎలిమెంట్స్ తో విజువల్ వండర్ గా ఉండబోతోంది. లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఈ చిత్రంలో బాలీవుడ్ లెజెండ్ అనుపమ్ ఖేర్ చాలా ముఖ్యమైన పాత్ర కోసం ఎంపికయ్యారు. ఈ వార్తను ఆయన స్వయంగా షేర్ చేశారు. గొప్ప పాత్రలు చేయడంలో పేరుపొందిన అనుపమ్, ఈ సినిమా స్క్రిప్ట్‌ను 'అద్భుతం' అని అన్నారు. ప్రభాస్‌తో స్క్రీన్ స్పేస్‌ను పంచుకోవడానికి ఉత్సాహంగా వున్నారు. దర్శకుడు హను రాఘవపూడి ప్రతిభను కూడా ఆయన ప్రశంసించారు. "ఇండియన్ సినిమా బాహుబలి ప్రభాస్ తో నా 544వ చిత్రాన్ని ప్రకటించినందుకు ఆనందంగా ఉంది. ఈ చిత్రానికి అద్భుతమైన ప్రతిభావంతులైన హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీమూవీ మేకర్స్ అద్భుతంగా నిర్మిస్తున్నారు"అని అనుపేమ్ ఖేర్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ చిత్రం ప్రభాస్, హను రాఘవపూడి, మైత్రీ మూవీ మేకర్స్‌ల ఫస్ట్ కొలాబరేషన్. 1940 హిస్టారికల్ ఫిక్షన్ బ్యాక్ డ్రాప్‌లో మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి పోరాటం చేసే ఓ యోధుడి కథగా ఈ సినిమా ఉండబోతోంది. ఇమాన్వి ఈ చిత్రంలో ప్రభాస్ సరసన హీరోయిన్ గా నటిస్తుండగా, వెటరన్ యాక్టర్స్ మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రలు పోషిస్తున్నారు. నవీన్ యెర్నేని , వై రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.

## నా దగ్గర వీడియో ప్రూఫ్‌లు ఉన్నాయి



గదర్ 2 సినిమా క్లైమాక్స్ విషయంలో దర్శకుడు అనిల్ శర్మ, నటి అమీషా పటేల్ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. గదర్ ఏక్ ప్రేమ్ కథ కు సీక్వెల్ గా గదర్ 2 పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. ఈ చిత్రంలో సన్నీదేవోల్, అమీషా పటేల్ ప్రధాన పాత్రలు పోషించారు. గతేడాది విడుదలై మంచి విజయం అందుకున్న మూవీ గురించి నటి అమీషా పటేల్ ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నారు. సినిమా క్లైమాక్స్ ను తనకు మాట మాత్రం చెప్పకుండా దర్శకుడు మార్చేశారని అన్నారు. ఈ సినిమాలో అమీషా పటేల్ ప్రతి నాయకుడి పాత్ర (సకినానే) ను చంపాలని ముందుగా దర్శకుడు రాసుకున్నారని, అది తన కెంతో నచ్చిందన్నారు. కానీ షూటింగ్ కి వచ్చే సరికి దర్శకుడు అనిల్ సీన్ మార్చేశారని, ప్రతి నాయకుడి పాత్ర (చరణ్ జీత్) అనిల్ శర్మ కొడుకు ఉత్కర్ష్ శర్మ ను చంపేలా క్రియేట్ చేశారన్నారు. సినిమా స్టోరీ నరేషన్ కు సంబంధించికొన్ని వీడియోలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NUMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM